అమరావతి
గురువారం
03-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 282
పేజీలు : 8

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam



## మహాత్ముడికి ఘన నివాళి

రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, ప్రధాని, రాహుల్ నివాళి

7




## దేశ శ్రేయోవృద్ధికి స్వచ్ఛ భారత్

'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాం.. మీరూ భాగస్వాములు కావాలి : మోదీ

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి

స్వచ్ఛభారత్ స్ఫూర్తిని ఐలోపేతం చేద్దాం

వెయ్యేళ్ల తర్వాతా గుర్తుండి పోతుంది

విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోదీ

వివరాలు 7లో..

## బీజేపీకి ఉద్వాసన పలకండి

ఇది దుష్టులు, అన్యాయం, అబద్ధాలపై పోరాటం

హర్యానా ఎన్నికల ర్యాలీలో ప్రియాంక గాంధీ



**చండీగఢ్, అక్టోబర్ 2 :** ఈ నెల 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఉద్వాసన పలకవలసిందిగా ప్రజలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం విజ్ఞప్తి చేశారు. హర్యానా జులానా నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థి, ఒలింపిక్ మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ తరపున ఒక బహిరంగ సభలో ప్రియాంక గాంధీ ప్రసంగించారు. ఉపాధి కల్పన, అగ్నివీర్ మిలిటరీ నియామక పథకం, రైతుల సంక్షేమం తదితర సమస్యలపై రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రియాంక విరుచుకుపడుతూ, అధికార పార్టీ ప్రతి దశలోను ప్రజలకు 'నయవంచన' చేసిందని ఆరోపించారు. 'కురుక్షేత్ర యుద్ధం, బ్రిటిష్‌వారిపై పోరాటం మాదిరిగా అవకాశం మళ్లీ వచ్చింది. తేడా ఏమీ లేదు' అని ఆమె అన్నారు. 'ఇప్పుడు ఇది అన్యాయం, అసత్యం, దుష్టులపై మీ పోరాటం. మీరు ధీమాగా నిలబడవలసి ఉంటుంది. మీరు ఆత్మావలోకనం చేసుకోవలసి ఉంటుంది, మిగతా 7లో...

## ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య

రైల్వే ట్రాక్‌లో కొంత భాగం పేల్చివేత

ఒక్కసారిగా పేలడంతో 39 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డ పట్టాలు

రాజస్థాన్‌లోని పలు రైల్వేస్టేషన్‌లకు బాంబు బెదిరింపులు



**జార్ఖండ్, అక్టోబర్ 2 :** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్లు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసుల వెల్లడించారు. ఈ ఘటనలో 470సెం.మీల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్‌మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ఈ సారి ఏకంగా రైల్వే ట్రాక్‌పై పేలుడు పదార్థాలు అమర్చారు. అయితే ట్రైన్ రాక ముందే.. ఒక్కసారిగా అవి పేలి పోవడంతో రైలు పట్టాలు దాదాపు 39 మీ టర్ల దూరంలో ఎగిరి పడినట్లు తెలుస్తుంది. దేశంలో తరచూ బాంబు బెదిరింపులు అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా రాజస్థాన్‌లోని పలు రైల్వేస్టేషన్‌లకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు ప్రారంభించారు. రాజస్థాన్‌లోని హనుమాన్ ఘర్ జంక్షన్‌లోని స్టేషన్ సూపరింటెండెంట్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఓ లెటర్ మిగతా 7లో...



## సత్యం, అహింస మహాత్ముని ఆయుధాలు

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘనంగా నివాళులర్పించిన గవర్నర్, నేతలు

**అమరావతి, అక్టోబరు 2 (మనం న్యూస్) :** బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడేందుకు మహాత్మ గాంధీ సత్యం, అహింసను తన ఆయుధాలుగా ఎంచుకున్నారని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ గుర్తు చేశారు. గాంధీ 155వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ వారికి నివాళులర్పించారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్ దర్బార్ హాలులో వారి – మిగతా 2లో...

# చెత్తపన్ను రద్దు

ఐదేళ్లు చెత్త తీయకుండానే పన్ను వేశారు

పోలవరం రెండేళ్లలో పూర్తి.. పీపీపీలో బందరు పోర్టు

2025 డిసెంబరు నాటికి అందుబాటులోకి..

జనవరి ఒకటి నుంచి పీ-4 పథకం అమలు

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం

బందరులో బాబు పర్యటన.. పోర్టు పనుల పరిశీలన

గాంధీజీ, శాస్త్రిలకు పూలమాలలు వేసి నివాళి

మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు





**మచిలీపట్నం, అక్టోబరు 2 (మనం న్యూస్):** చెత్త పన్నును రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో స్వచ్ఛతే సేవ, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. గాంధీజీ, శాస్త్రి ఫొటో లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ మంచి చేశారు కాబట్టి నేటికీ ఆయన్ను మననం చేసుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. స్వచ్ఛత, పరిసరాల శుభ్రతపై అప్పట్లోనే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు మహాత్మాగాంధీ కృషి చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. దాన్ని శుభ్రం చేయాలంటే రెండేళ్లు పడుతుందని తెలిపారు. ''గత ప్రభుత్వం చెత్తను ఎత్తకుండానే చెత్తపన్ను వేసింది. ఎవరైనా ప్రశ్నిస్తే చెత్తను తీసుకొచ్చి షాపుల ముందు పడేశారు. చెత్తపన్నును రద్దుచేస్తూ కేబినెట్లో తీర్మానం చేస్తాం. చెత్త ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే యూనిట్లను గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించాం. ఇప్పుడు అవి కేవలం గుంటూరు, విశాఖపట్నంలో మాత్రమే ఈ ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. మిగిలిన అన్నిచోట్లా గత ఐదేళ్లలో నిలిపివేశారు'' అని చంద్రబాబు పేర్కొన్నారు. 2029 నాటికి స్వచ్ఛ ఏపీ సాధించే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఇందులో రాజీపడేది లేదన్నారు. గత పాలకుల పాపాలు నేడు రాష్ట్ర ప్రజల పాలిట శాపాలుగా మారాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రామతీర్థంలో రాముడి – మిగతా 2లో...

# పవన్ దీక్ష విరమణ

తిరుమల శ్రీవారిని దర్శించుకుని

11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష ముగింపు

స్వామి పాదాల చెంత వారాహి డిక్లరేషన్

జనసేనాని వెంట ఇద్దరు కుమార్తెలు

చిన్నకుమార్తెతో డిక్లరేషన్‌పై సంతకం

మైనర్ కావడంతో తండ్రిగా ఆయన కూడా

నేడు తిరుపతిలో పవన్ సభ



**తిరుమల, అక్టోబర్ 2 (మనం న్యూస్):** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం నేపథ్యంలో 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఆయన మంగళవారం సాయంత్రం అలిపిరి నడకమార్గంలో తిరుమల చేరుకున్నారు. బుధవారం ఉదయం –మిగతా 2లో...



## అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

నాలుగు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత

అన్ని పథకాలు అటకెక్కాయి

వ్యవసాయం సహా అన్ని రంగాల్లో పరిపాలన కుప్పకూలిన ప్రభుత్వం

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్

**అమరావతి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత – మిగతా 2లో...



## ఇంద్రకీలాద్రిపై నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు


భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**విజయవాడ, అక్టోబర్ 2 (మనం న్యూస్ ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రిపై గురువారం నుంచి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు సుమారు 13 లక్షల నుంచి 15 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అధికారులు భావిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి – మిగతా 2లో...

## రేపటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

నేడు అంకురార్పణకు ఏర్పాట్లు

పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు



వివరాలు 2లో..

## తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలి

4200 మంది స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట కార్మికులను చేర్చుకోవాలి

విశాఖలో ధర్నాకు దిగిన పిసిసి చీఫ్ షర్మిల




**విశాఖపట్టణం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల దీక్షకు దిగారు. చంద్రబాబు నలభై ఎనిమిది గంటల్లో 4200 మంది స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోనేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే నిరాహారదీక్ష ప్రారంభిస్తానని హెచ్చరించారు. కూర్మనపాలెం స్టీల్ ప్లాంట్ దీక్ష శిభిరంలో కార్మికుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరం వద్ద రోడ్డుపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసన తెలిపారు. కనీసం నోటీసు ఇవ్వకుండా కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తుండటం దారుణమని.. నిర్వాసితులకు ఉద్యోగాలిస్తామని ఇవ్వకుండా రోడ్డున పడేశారని మండిపడ్డారు. కనీసం కాంట్రాక్ట్ పనులు చేసుకోనే వీలులేకుండా చేశారని.. ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాల్లో – మిగతా 2లో...

## సత్యం, అహింస మహాత్ముని ఆయుధాలు

మొదటి పేజీతరువాయి...

చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య ఉద్యమంలో వారి పాత్రను గుర్తు చేశారు. కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి ఎం.హరిజవహర్లాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరగిన కార్యక్రమంలో గాంధీ, శాస్త్రికి ఆ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఇద్దరు మహా నేతల చిత్రపటాలకు పుష్ప మాలలు వేసి అంజలి ఘటించారు. గాంధీ మహాత్ముని ఆశయాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్లో అరాచక పాలనను అరికట్టి... అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పాలన సాగిస్తోందని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్ బాబు, జంగా కృష్ణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, పార్టీ మీడియా విభాగం సమన్వయకర్త దారపునేని నరేంద్రబాబు, నేతలు చప్పిడి రాజశేఖర్, చెన్నుపాటి గాంధీ, కోటేశ్వరరావు, చలపతిరావు, హసన్ భాషా తదితరులు పాల్గొన్నారు. ఏపీ భవన్లో... గాంధీ జయంతి వేడుకలను ఏపీ భవన్లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్, అడిషనల్ రెసిడెంట్ కమిషనర్ హిమాంశు కౌశిక్ జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్ముని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మంగళగిరిలోని డా.ఎన్టీఆర్ వైద్య సేవలు ట్రస్ట్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈవో జి.లక్ష్మీషా, ట్రస్ట్ ఆడ్మిన్ ఈవో వెంకట దీపక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై నేటినుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

మొదటి పేజీతరువాయి...

దర్శనాలు ప్రారంభమవుతాయని ఈవో రామారావు తెలిపారు. ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. లేజర్ షో, కృష్ణమ్మ హారతులు 12న తెప్పోత్సవం, పూర్ణాహుతితో నవరాత్రులు ముగుస్తాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం నుంచి అంతరాలయం దర్శనాలు ఉండవని అన్నారు. ఉత్సవాల నిర్వహణ విషయంలో గతేడాది లోపాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే క్యూలైన్లు, స్నానఘాట్లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను ఎక్కడికక్కడ అప్రమత్తం చేసేందుకు ప్రతిచోటా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## రేపటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకూ 9 రోజుల పాటు వేడుకగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరగనుంది. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 4 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. రవాణా నిమిత్తం ఆర్టిసి 1200 బస్సులను ఏర్పాటు చేసింది. బెంగళూరు, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు వచ్చేందుకు ఆర్టిసి సేవలందించనుంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు తిరుమలకు వెళ్లేలా ఆర్టిసి ఆర్ఎం చెంగల్రెడ్డి చర్యలు తీసుకున్నారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహించనున్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవలు తిరుమాడవీధుల్లో ప్రారంభమవుతాయి. రహ్మోత్సవాలను పురస్కరించుకుని కొండపైకి వచ్చే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అక్టోబర్ 7వ తేదీ రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8వ తేదీ అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం విధిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి.. ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేయనుంది..

# చెత్తపన్ను రద్దు



మొదటి పేజీతరువాయి...

విగ్రహం తల తొలగిస్తే గత ప్రభుత్వ హయాంలో విచారణ చేయలేదని, కనక దుర్గమ్మ అమ్మవారి గుడిలో వెండి సింహాలు మాయమైతే దోషులను పట్టుకోనేలేదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం, తూర్పుగోదావరి జిల్లాల్లో రథాలు తగలబెట్టేశారని, నేరస్థుడు రాజకీయ ముసుగు వేసుకుంటే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయని చెప్పారు. ఇకపై వారి ఆటలు కట్టిస్తామని, ఏ చిన్న సంఘటన జరిగినా దోషులను ఇట్టే గుర్తిస్తామని, కూటమి ప్రభుత్వంలో ఎవరైనా తోక తిప్పితే కట్ చేస్తానని హెచ్చరించారు. కృష్ణానదికి గతంలో ఎన్నడూలేని విధంగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందన్నారు. బుడమేరు గట్లు తెగటంతో విజయవాడ మునిగిపోయిందని, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు యుద్ధమే చేశానన్నారు. మచిలీపట్నంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశుధ్య కార్మికులు నడుంలోతు నీటిలోనూ కష్టపడి పని చేశారని గుర్తు చేశారు.

### డ్రోన్ కెమెరాల ద్వారా చెత్త గుర్తింపు

రాష్ట్రంలో పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఇక నుంచి డ్రోన్ కెమెరాల ద్వారా చెత్త ఎక్కడ ఉందో గుర్తిస్తామన్నారు. ఎవరూ రోడ్డుపై చెత్తవేయొద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని ముఖ్యమంత్రి సూచించారు. ఇటీవల కాలంలో గ్యాస్ ధరలు పెరిగినా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినవిధంగా దీపావళి పండుగ నుంచి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. 2025 మార్చి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మరుగుదొడ్లు లేని వారిందరికీ మరుగుదొడ్లు కట్టిస్తామని తెలిపారు. 2027 నాటికి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు పూర్తిచేస్తామన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 45 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 45 శాతం ఇవ్వగా, మిగిలిన 10 శాతం స్థానిక సంస్థలు ఖర్చుపెట్టుకోవాల్సి ఉంటుందన్నారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తాను చర్చించుకుని ఇంటింటికీ కుళాయి పథకాన్ని కచ్చితంగా పూర్తిచేయాలని నిర్ణయించామని తెలిపారు.

### పోలవరం, బందరు పోర్టులను పూర్తి చేస్తాం

కృష్ణాడెల్టాకు సాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టును రానున్న రెండేళ్లలో పూర్తిచేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. బందరు పోర్టును 2025, డిసెంబరు నాటికి లేదా 2026, మార్చి నాటికి పూర్తి చేసేలా ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం తన షెడ్యూల్లో లేకపోయినా చంద్రబాబు పోర్టు పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. అనంతరం ఆంధ్ర జాతీయ కళాశాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకూ బందరు పోర్టు పనులు 24 శాతమే పూర్తయ్యాయని, పోర్టుకు ఇంకా 36 ఎకరాలు అప్పగించాల్సి ఉందని, ఈ భూమిని అప్పగించాలని కలెక్టర్కు సూచించినట్లు సీఎం తెలిపారు. 4 బెర్తుల్లో పోర్టు పనులను తొలివిడతగా ప్రారంభిస్తామని చెప్పారు. బందరు పోర్టు రాజధాని పోర్టు అని, గంటలోనే చేరుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇసుక కొరత కారణంగా పోర్టు పనులు కొంతమేర జాప్యం జరిగాయని, ఇసుక కొరత లేకుండా చూస్తామన్నారు. తెలంగాణ, నాగపూర్ తదితర ప్రాంతాలను పోర్టుకు అనుసంధానం చేసి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. పోర్టుకు అనుబంధంగా జాతీయ రహదారి ఇప్పటికే అందుబాటులో ఉందని, మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్ను కలిపితే ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. బందరు పోర్టును పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆంధ్ర జాతీయ కళాశాల దేవాదాయ శాఖ ఆధీనంలో ఉందని, అయితే కొంతమంది వ్యక్తులు దీనిని సొంతం చేసుకున్నారని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్ర జాతీయ కళాశాలను స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు.

### ఇద్దరు పిల్లలుంటేనే ఎన్నికల్లో పోటీ...

గతంలో జనాభా నియంత్రణ కోసం ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉంటే ఎన్నికల్లో పోటీచేసేందుకు అనర్హులుగా ప్రకటించేలా నిర్ణయించామని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం జనాభా తగ్గిపోతోందని, వృద్ధులే మిగులుతున్నారని, ఈ నేపథ్యంలో జనాభా సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు కచ్చితంగా ఉండాలనే నిబంధన పెట్టాల్సి వస్తుందేమో అని చమత్కరించారు. పేదరిక నిర్మూలన కోసం జనవరి నుంచి పి-4 పథకాన్ని అమలుచేస్తానని, నిమ్మకూరు నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తానని తెలిపారు.

### పుట్టిన రోజున మొక్క నాటండి

మీ కుటుంబ సభ్యుల్లో ఎవరి పుట్టినరోజైనా, మననం చేసుకునే రోజైనా వారి గుర్తుగా ఒక చెట్టును నాటాలని, దీంతో పచ్చదనం వెల్లివిరుస్తుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్తో ఎంతో ఉపయోగం ఉందని, ఈ ప్రాజెక్టుపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలని కోరుకునే వారిలో తాను ప్రథముడినని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్వన్గా ఎదగాలని, ఈ కృషిలో తెలుగు ప్రజలు 33 శాతం ఉండాలని ఆకాంక్షించారు.

### వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరు

మచిలీపట్నం మెడికల్ కళాశాలకు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు పెట్టాలని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకురాగా, సీఎం హామీ ఇచ్చారు. మచిలీపట్నంలో తీర ప్రాంతం ఉండటంతో తాగునీటి ఎద్దడి ఉందని, శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి కొల్లు రవీంద్ర సీఎంకు తెలపగా, సమస్యను పరిష్కరించేందుకు నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను, స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్కే ప్రసాద్-డాక్టర్ పద్మావతి దంపతులను ముఖ్యమంత్రి సన్మానించారు.

# పవన్ దీక్ష విరమణ

మొదటి పేజీతరువాయి...

వీఐపీ బ్రేక్ సమయంలో కుమార్తెలు ఆద్య, పొలెనా అంజనతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి వెళ్లారు. వైకుంఠం క్యూలైన్ ద్వారా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్సాయి వచ్చే వరకు రంగనాయక మండపం వద్ద ఆయన వేచి ఉన్నారు. ఆ తర్వాత వారితో కలిసి ధ్వజస్తంభానికి మొక్కుకుని బంగారువాకిలికి చేరుకున్నారు. తనతో పాటు తీసుకువచ్చిన 'వారాహి డిక్లరేషన్' పుస్తకాన్ని శ్రీవారి పాదాల వద్ద ఉంచి దర్శించుకున్నారు. ప్రదక్షిణంగా రంగనాయక మండపానికి చేరుకోగా వేద పండితులు శేషవస్త్రం కప్పి ఆశీర్వచనం చేశారు. తర్వాత టీటీడీ అదనపు ఈవో శ్రీవారి లడ్డూప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చాక పవన్కల్యాణ్ తన చేతిలోని వారాహి డిక్లరేషన్ పుస్తకాన్ని మీడియాకు చూపారు. అక్కడ నుంచి నేరుగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి చేరుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తున్న తీరును పరిశీలించారు. భక్తులతో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు. అన్నప్రసాదాల తయారీ, రోజు ఎంతమంది వస్తున్నారు, ఇటీవల చేపట్టిన మార్పులను టీటీడీ ఉన్నతాధికారులు పవన్కు వివరించారు. శ్రీవారి సేవకులకు, భక్తులకు పవన్ నమస్కరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. తిరిగి అతిథి గృహానికి చేరుకున్న ఆయన చాలా వరకు ఏకాంతంగానే గడిపారు. గురువారం ఉదయం జపాలి ఆంజనేయస్వామిని దర్శించుకోనున్నారు.

### సనాతన ధర్మపరిరక్షణకే....

సనాతన ధర్మ పరిరక్షణ కోసమే వారాహి యాత్ర చేపడుతున్నట్టు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం రాత్రి ఈ మేరకు ఆయన ఎక్స్లో పోస్టు చేశారు. 'సుమారు 14 నెలల క్రితం వారాహి మొదటిసారి రోడ్డుపైకి వచ్చినపుడు అది కేవలం ఉద్యమం మాత్రమే కాదు దానికంటే మించిన కార్యక్రమం.

కార్యాచరణకు పిలుపు. వైసీపీ నిరంకుశ పా లనలో ఏపీ నలిగిపోతున్న ఆ సమయంలో వారాహి శక్తికి సంకేతంగా మారింది. ఇపు డు వారాహి చాలా పెద్ద లక్ష్యం కోసం తిరిగి వచ్చింది. సనాతన ధర్మ రక్ష బోర్డుకు జీవం పోయాలనుకునే లక్షలాది మంది స్వరాన్ని ప్రతిధ్వనించడమే దాని లక్ష్యం. మన ప్రాచీన సాంప్రదాయాలు, విలువలను పరిరక్షించడానికి సంబంధించింది. రేపటి వారాహి సభ ఈ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. తిరుపతిలో నేను వారాహి డిక్లరేషన్ చేయబోతు న్నా. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానని, మన వారసత్వాన్ని కాపాడుకుంటానని, ఆ లక్ష్య ం కలిగిన ప్రతి ఒక్కరితో కలసి నడుస్తానని వాగ్దానం చేస్తున్నాను. కలసికట్టుగా దేశ భవి ష్యత్తును సురక్షితం చేయడంతో పాటు బలోపేతం చేయగలం' అని పవన్ పోస్టు చేశారు.

### 'వారాహి డిక్లరేషన్'లో ఏముంది?

తిరుపతిలో గురువారం సాయంత్రం జరిగే వారాహి సభలో పవన్ కల్యాణ్ ఏ అంశాలపై మాట్లాడనున్నారనేది చర్చనీయాంశంగా మారింది. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సమయంలో పవన్ చేతిలో కనిపించిన రెడ్బుక్ను ప్రతిఒక్కరు ఆసక్తిగా చూశారు. పుస్తకం కవర్ పేజీపై 'ధర్మోరక్షతి రక్షితః', 'వారాహి డిక్లరేషన్, తిరుపతి, 03.10.2024' అన్న అక్షరాలతో పాటు మధ్యలో వారాహి అమ్మవారి చిత్రం ఉంది. తిరుపతిలో జరిగే సభలో ఆయన 'వారాహి డిక్లరేషన్' విడుదల చేయనున్నారు.

### కుమార్తెతో డిక్లరేషన్పై సంతకం

పవన్ కల్యాణ్ తన చిన్నకుమార్తె పొలెనా అంజనతో డిక్లరేషన్పై సంతకం చేయించారు. ఆలయ నిబంధనల ప్రకారం అన్యమతస్తులు శ్రీవారి దర్శనానికి వస్తే తమకు హిందూ సంప్రదాయాలంటే గౌరవమని, శ్రీవారిపై నమ్మకంతో వచ్చామని ఉన్న డిక్లరేష్ప సంతకం చేయాలి. శ్రీవారి దర్శనానికి వెళ్లే ముందు పవన్ బస చేసిన గాయత్రి అతిథి గృహం వద్దకు రిసెప్షన్ అధికారులు డిక్లరేషన్ ఫారాన్ని తీసుకెళ్లారు. పవన్ తన కుమార్తె పొలెనా అంజనతో సంతకం చేయించారు. పొలెనా మైనర్ కావడంతో తండ్రిగా పవన్ కల్యాణ్ కూడా డిక్లరేష్ప సంతకం చేశారు. వారితో వచ్చిన మరో ముగ్గురు కూడా డిక్లరేష్ప సంతకాలు చేసినట్టు తెలిసింది. కాగా పవన్ చిన్నకుమార్తె పొలెనా అంజన తొలిసారి మీడియా ముందుకొచ్చారు.

# డల్లాస్‌లో గాంధీ విగ్రహాన్ని సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- డల్లాస్‌లో స్పీకర్ అయ్యన్నతో కలిసి పర్యటించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**డల్లాస్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** గత వారం రోజులుగా అమెరికాలో తన పర్యటనను విజయవంతంగా కొనసాగిస్తున్న రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా డల్లాస్ లోనే గాంధీ విగ్రహాన్ని సందర్శించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో కలిసి స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. అహింస, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానేత జాతిపిత మహాత్మా గాంధీ అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను గుర్తు చేసుకొని, భవిష్యత్ తరాలు మహాత్మా గాంధీ బాటలో పయనించాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచ దేశాల్లో సుప్రసిద్ధులని శాంతి సమానత్వం కోసం ఆయన అహింసా మార్గంలో జరిపిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరాం, ఎన్నారై ఇన్వెస్టర్స్ కోఆర్డినేటర్ రామకృష్ణ గుళ్లపల్లి పాల్గొన్నారు.

# తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలి

మొదటి పేజీతరువాయి...


అధికారంలో లేకపోవడంతో ప్రైవేటీకరణకు సిద్ధమయ్యారని ఆరోపించారు. కేంద్రానికి భూముల మీద కన్ను ఉంది.. ప్రైవేటీకరణ చేస్తే లాక్కోవచ్చుని కుట్ర చేస్తోందన్నారు. స్టీల్ ఎలాంట్ కార్మికులకు ఇప్పటి వరకు ఎటువంటి భరోసా ఇవ్వడం లేదని.. కనీసం రా మెటీరియల్ కొనుక్కోనే పరిస్థితి కూడా ఉక్కు పరిశ్రమకు లేదన్నారు. పాలకుల నిర్వాకం వల్లే ఎలాంట్ ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. నష్టాల సాకును చూపి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని.. చంద్రబాబు, జగన్ ఎటువంటి భరోసాను ప్లాంట్ కార్మికులకు చేయడం లేదని ఆరోపించారు. చిత్తశుద్ధితో ఆదుకునే ప్రయత్నం ఎవరూ చేయడం లేదని.. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ ఒక మిలియన్ టన్నుల ను కూడా ఉత్పత్తి చేయలేని దుస్థితిలో ఉందన్నారు. జగన్ స్టీల్ ఎలాంట్ నష్టాల్లో ఉందా అని అడిగారట అని ఆయనకు ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఇక చంద్రబాబు మాటలు తప్ప చేతలు ఉండవన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు శిబిరానికి రావాలని.. 14 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు భోరాసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేస్తున్నామని, స్టీల్ ఎలాంట్ స్పష్టమైన వైఖరిని చంద్రబాబు ప్రకటించాలన్నారు. స్టీల్ ఎలాంట్ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందించకపోతే నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అవసరమైతే ఢిల్లీలో అయినా చేస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ నుచి ఇటీవల నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారు. స్టీల్ ఎలాంట్ కు ముడిసరుకు సమస్య ఉండటంతో ఉత్పత్తి సరిగ్గా జరగడం లేదు. ఈ కారణంగాభారీగా నష్టాలు వస్తున్నాయి. జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారు. దీనిపై కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వీరికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు షర్మిల ధర్నాకు మద్దతుగా నిలిచారు.

## అల్లూరి జిల్లా జాతీయ రహదారి పనులకు అక్రమ విద్యుత్ వినియోగం

- ఏడాదిగా విద్యుత్ చౌర్యం
- చూసి చూడనట్లుగా మామూలుగా వదిలేసిన విద్యుత్ సిబ్బంది



**అల్లూరి జిల్లా, చింతూరు, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** నెల్లిపాక, లక్ష్మీపురం, ఏడుగురాళ్లపల్లి ప్రాంతాల్లో జాతీయ రహదారి విస్తరణ పనులకు కాంట్రాక్టర్లు విద్యుత్ మీటర్ లేకుండా విద్యుత్ వినియోగం చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. గత సంవత్సరం కాలం నుంచి కొనసాగుతున్న ఈ అక్రమ విద్యుత్ వినియోగం ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్తు అధికారుల దృష్టికి రాకుండా కొనసాగుతుండడం కొంత అనుమానానికి తావిస్తోంది. సాధారణ ప్రజలు బిల్లు చెల్లించకపోతే కరెంట్ సరఫరా నిలిపివేసే అధికారులు, జాతీయ రహదారి పనులకు విద్యుత్ మీటర్ లేకుండా విద్యుత్ వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్లను గమనించకపోవడం స్థానికులలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.ఎటపాక మండలం బూరుగువాయి తండా వద్ద జాతీయ రహదారి 30 విస్తరణ పనులలో భాగంగా వంతెన నిర్మాణానికి సంబంధించి విద్యుత్ లైన్ల నుండి అక్రమంగా విద్యుత్ సరఫరా తీసుకుని పని చేస్తున్నారు. ప్రత్యేక అనుమతులు లేకుండా ఈ విద్యుత్ వినియోగం జరుగుతుండడంతో, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తు



న్నారు.ప్రభుత్వ పాఠశాల నుంచి అనుమతి లేకుండా విద్యుత్ సరఫరా చేయడం, గిరిజన గుడేలు వంటి ప్రాంతాల్లో విద్యుత్ వినియోగానికి జరిమానాలు వేస్తున్న అధికారులు, ఈ అక్రమ విద్యుత్ వినియోగంపై ఏం చర్యలు తీసుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విమర్శలు విమర్శలు లానే మిగిలిపోతాయా లేదా కేసులు పెట్టే వరకు వెళ్తాయా అనేది వేచి చూడాలి. వ్యవస్థలను తప్పుదారి పట్టించడంలో ఎన్ హెచ్ 30 కాంట్రాక్టర్ ఆన్ది వేసిన చేయి అని పలువురు అభిప్రాయపడుతున్నారు ఇట్టి విషయమై ఏమి జరుగుతుందో అని ప్రజలు అందరూ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

## అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

మొదటి పేజీతరువాయి...

ఉందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన 4 నెలల్లోనే వారిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెనూ లేదు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి. విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి అటకెక్కాయి. ఆస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ, రేషన్ డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా పోయింది. వ్యవసాయం సహా అన్ని రంగాల్లో పరిపాలన కుప్పకూలింది. విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం తిరోగమనంలో చెందుతోంది. సీఎం చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఏపీలో రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోందన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీ అనుబంధ సంఘాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి అనుబంధ సంఘాల నేతలకు దిశానిర్దేశర చేశారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వారిని ఆదేశించారు. వైసీపీ అనుబంధ నూతన సంఘాలు, వాటి జిల్లా అధ్యక్షులను ఇటీవల వైసీపీ అధినేత నియమించారు. ఈ మేరకు రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీ బలపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాలు ఇకపైన యాక్టివ్ పనిచేయాలని జగన్ ఆదేశించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..' వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడం లేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్ను సరిగ్గా చేయలేక పోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు నచ్చిన వారికి మాత్రమే డబ్బులు ఇస్తున్నారు. వైసీపీ బాగుంటేనే మనమంతా బాగుంటాం. పార్టీలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే. వైసీపీ మనందరిదీ అన్న విషయాన్ని గుర్తించుకోండి. పార్టీ కోసం కష్టపడే వారికి, ఆ ప్రక్రియలో నష్టపోయిన వారికీ పూర్తిగా అండగా ఉంటాం. వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. క్షేత్రస్థాయి నుంచి వైసీపీని మరింత బలోపేతం చేద్దాం. దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. మనకు లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు. ఏపీలో పరిపాలన ఘోరంగా ఉంది. అందుకనే ప్రజల్ని డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదకి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. వీళ్ల పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు మొదలు పెట్టా. గ్రామాల వరకూ అనుబంధ విభాగాల నిర్మాణం జరగాలి. పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ కదలిక రావాలి. ప్రజల తరపున పోరాటాల్లో చురుగ్గా ఉండాలని చెప్పారు.

# అహింసా మార్గమే ఉత్తమమైన మార్గం

- మానసిక పరివర్తన సంస్కరణలకు వేదిక జైలు
- హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్
- జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్






**హుజూర్ నగర్, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** అహింసా మార్గమే ఉత్తమమైన మార్గమని అలాగే క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జైలు జీవితం గడుపుతున్న వారికి మానసిక పరివర్తన మానసిక సంస్కరణలకు వేదిక జైలే నని దానిని శిక్షాగారంగా భావించకూడదని హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని సబ్ జైల్‌లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస మార్గాన్ని ఎంచుకోవడం సమాజానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదనీ,అహింసా మార్గమే ఉత్తమమైన మార్గమని అన్నారు. వ్యక్తిగత ప్రతిష్ట కొరకు ఎదురు వ్యక్తిపై దౌర్జన్యానికి దాడులకు పాల్పడి కేసుల పాలై జైలు లో మగ్గుతుండటం వల్ల కుటుంబం బజారులో పడి కుటుంబ వ్యవస్థ చిన్నా బిన్న మవుతుందన్నారు.ఎదుటి వ్యక్తిపై కక్ష పెంచుకొని అతనిపై కక్ష సాధింపు చర్యలకు ఏమాత్రం పాల్పడ వద్దని నేర రహిత సమాజానికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు.జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లేయులు వర్తకం కొరకు మన దేశానికి వచ్చి మన దేశ విలువైన సంపదను కొల్లగొట్టి తమ దేశానికి తరలించుకు పోయారని చెప్పారు. గాంధీజీ అనేక సత్యాగ్రహాలు చేసినప్పటికీ స్వాతంత్ర ఉద్యమకారులను ఒక్క తాటి పైకి తీసుకురావడానికి విశేష కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సంపాదించిన స్వాతంత్రాన్ని మన స్వార్థపూరిత మనస్తత్వంతో నేరాలకు పాల్పడి అట్టి స్వాతంత్ర్యాన్ని హరింప చేస్తుండటం బాధాకరమన్నారు.ఈ సందర్భంగా ఖైదీలకు న్యాయమూర్తులు పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సిఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్య,ఏజీపీ బానోతు సురేష్ కుమార్, న్యాయవాదులు నాగేశ్ రాథోడ్,శంకర్ నాయక్,సంధ్య,సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్,జైలు సిబ్బంది మంత్రిప్రగడ సీతారామ చంద్రరావు,కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్,న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది శ్యాం కుమార్,సుశీల,న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులు,న్యాయశాఖ ,న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది స్థానిక న్యాయ స్థానం ఆవరణలో చెత్తను ఊడ్చి స్వచ్ఛ భారత్ ను నిర్వహించారు.

## గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

- జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, రంగ పరశురాములు, తవిటి వెంకన్న, మరాఠీ శ్రీశైలం, లోడి నిఖిల్, తొండల అనిల్, నాతి వినయ్, లోడి మణికంఠ, మల్గ సాయి, పలువురు యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు. నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో గల గాంధీ విగ్రహం వద్ద నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమిటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సభ్యులు దొంతరమెన మురళీకృష్ణ, ఎలగందుల మహేష్, చిత్తార్ల అనిల్, గుండెగాని కిరణ్, యాస మహేందర్ రెడ్డి, యాస సుభాష్ రెడ్డి, కూరెళ్ళ వినయ్, యాస రాజు, మాధ నరేష్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల ప్రజా పరిషత్ ఆత్మకూర్ యం కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు జరుపబడినవి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె రాములు నాయక్, కార్యాలయ సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.ఎ.

## నిరుపేద కుటుంబానికి పోలిశెట్టి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**భువనగిరి, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణ అర్బన్ కాలనీ 1వ వార్డ్‌కి చెందిన చేనేత కార్మికుడు, పెద్ద మనిషి కోట భిక్షపతి ఆకస్మికంగా చనిపోవడం జరిగింది. వారి మృతదేహానికి మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్, పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుమారులు కోట సిదేశ్వర్, కోట అశోక్, వారి కుటుంబం సభ్యులుకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్ లో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్, నర్సింహా, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



- అహింస మార్గంతో సంఘర్షణలకు పరిష్కారం
- వడ్త్య దేవేందర్ నాయక్

**దేవరకొండ,అక్టో బర్ 02(మనం న్యూస్) :** దేవరకొండ నియోజకవర్గం లోని మహాత్మా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ మున్సిపాలిటీ, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ ఆధ్వర్యంలో గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ మాటాడుతూ అహింస ఆయుధంతో భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సహాయ నిరాకరణ, దండి ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఎన్నో మహత్తర ఉద్యమాలను ఆయన నాయకత్వం వహించాడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశంలో శాంతియుతంగా పోరాడేందుకు దేశ వ్యాప్తంగా లక్షలాది మందిని సమీకరించాడని అన్నారు. స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో సత్యం, స్వావలంబన దిశగా గాంధీ చూపిన మార్గం అనునిత్యం ఆచరణీయమైనది అన్నారు. అహింసా ప్రతిఘటనతో దేశంలోని భిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను ఏకం చేసింది గాంధీ ని అన్నారు. అతని నాయకత్వం ఆంగ్లేయుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కులు, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న అనేక ఉద్యమాలకు ప్రేరణనిచ్చింది అన్నారు. నేడు మహాత్మ గాంధీని ప్రపంచవ్యాప్తంగా శాంతి, ధైర్యాలకు ప్రతీకగా ప్రజలంతా చూస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పానుగంటి మల్లయ్య, చిదేళ్ళ వెంకటేశ్వర్లు, ఇమ్మడి భద్రయ్య, గోవిందు కొండయ్య, సముద్రాల ప్రభాకర్, గుద్దేటి జంగయ్య, వైస్ చైర్మన్ రహమత్ అలి, గాజుల మురళీ, పొన్నబోయిన సైదులు, తౌఫిక్ ఖాద్రి, గుద్దేటి జంగయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్ముడి జయంతి వేడుకలు

**తుంగతుర్తి,అక్టోబర్ 2( మనం న్యూస్) :** భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని శాంతి, అహింసా మార్గంలో నడిపి స్వాతంత్ర్య ఫలాలు దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ.. వారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయడం మన అందరి సామాజిక భాధ్యత... మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద మహాత్మా గాంధీ 155వ, జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో ప్రతి ఒక్కరు నడవాలని పలువురు నాయకులు తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న సంఘం నాయకులు మాశెట్టి వెంకన్న. కమటా లసత్యనారాయణ పోలవరపు సంతోష్ తల్లాడ బిక్షం తల్లాడ కేదారే తల్లాడ శ్రీను బండారు నాగన్న బండారు వినయ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ పట్టణ, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ముత్యాల వెంకన్న అనుకు, వీరబోయిన రాములు, అజయ్ కుమార్ ముత్యాల వెంకన్న బొంకురి నాగయ్య, పులుసు ఉప్పలయ్య.. కొల్లూరి మహేందర్.. గడ్డం సూరయ్య.. భాస్కర్. లింగయ్య. ఉప్పలయ్య. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన గాంధీజీ ఫౌండేషన్




- గాంధీజీ ఫౌండేషన్ వారి పదవ నెల సరుకుల పంపిణీ
- ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం
- డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు

**చండూరు,అక్టోబర్ 2 (మనం న్యూస్) :** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పదవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని, పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులలో రాయితీని కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం సరిగాలేని నిరుపేదలకు మెడిసిన్ కొనుకొనుట కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్

- టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ ను పరామర్శించిన బృందం

**హుజూర్ నగర్,అక్టోబర్ 02,(మనం న్యూస్) :** ఇటీవల పితృవియోగం చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ప్రాంతానికి చెందిన టీయూడబ్ల్యూజేయు (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్)కు చెందిన బృందం బుధవారం పరామర్శించిన అనంతరం నలమాద పురుషోత్తంరెడ్డి చిత్ర పటానికి పూలమాలు వేసి ఘన నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి పురుషోత్తంరెడ్డి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని నైతిక విలువలను పాటిస్తూ సమాజానికి,కుటుంబానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన నుండి తాను ఎన్నో మంచి లక్షణాలని అలవర్చుకున్నట్టు తెలిపారు. రాజకీయాల వలన కుటుంబ సభ్యులకు తగినం త సమయం కేటాయించ లేకపోయా నని,తన తండ్రి మృతి అత్యంత బాధ కలిగి ంచింది అని మంత్రి అన్నారు. మంత్రి ఉత్తమ్ తో పాటు పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి నివా ళు లర్పించిన వారిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావ తిఉత్తమ్,టియుడ బ్ల్యూజె యూని యన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వర రావు,ప్రతినిధులు నూకల నరేందర్ రెడ్డి,బసవోజు శ్రీని వాసచారి, పిల్లలమర్రి శ్రీనివాసు,దేనముకొండ శేషం రాజు,షేక్ జానీ పాషా,షేక్ నాగు ల్ మీరా పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ జయంతి

**గుండాల,అక్టోబర్ 02(మనం న్యూస్) :** స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో యువత నడవాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు ,ఇమ్మడి దశరథ శ్యాంశెట్టి శ్రీనివాస్ ,కొత్త రమేష్ ,ఎండి షర్ఫుద్దీన్ సిరాజ్ ,పొడిచేటి వెంకన్న ,కొడపర్తి భాస్కర్ ,దేవన బోయిన ఐలయ్య, బుక్క బాల లింగం, తాడిశెట్టి లింగమూర్తి, భువనగిరి మల్లేష్ ,బజ్జూరి కిరణ్ ,శ్యామ్ శెట్టి ,సతీష్ ,బుక్క చందు, పల్లెర్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాటాలు



**మేళ్లచెరువు,అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ గోవిందరాజు అధ్యక్ష తన జరిగింది. ఈ మహాసభకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి పాల్గొని మాటాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నది సిపిఎం పార్టీ. దేశంలో మతత్వ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై అనేక భారాలు మోపుతున్నారని ఆయన విమర్శించినారు. బిజెపి ప్రభుత్వం రైతు .కార్మిక .ప్రజా .వ్యతిరేక విధానాలపై సిపిఎం దేశవ్యాప్తంగా ప్రజల ఐక్యపరిచి పోరాటాలు నిర్వహిస్తున్నామని వారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలతో రైతే దేశానికి వెన్నుముక్క అని చెప్పుకుంటేనే రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను కోల్పోకుండా చేస్తున్నారని వారన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో దేశవ్యాప్తంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ రేషన్ కార్డులు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. సిపిఎం నిరంతరం పేదల పక్షాన కష్టజీవులు పక్షాన పోరాటాలు నిర్వహించడంలో అగ్రభాగాన ఉన్నదని వారన్నారు.అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి జీవన బోయిన అచ్యుత్రావుని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వట్టేపు సైదులు, హుజూర్నగర్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకట్ నారాయణ, సిఐటియు నాయకులు,వెంకన్న. కోటేశ్వరరావు, పద్మ ,లింగమ్మ, నరసయ్య, కొండలు, రేణుక, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొలువుకు పేదింటి యువకుడి ఎంపిక



**సూర్యాపేట,అక్టోబర్ 02(మనం ప్రతినిధి) :** ఈనెల 30 న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో గ్రామీణ ప్రాంతా నికి చెందిన ఓ అభ్యర్థి తన సత్తా చాటుకు న్నారు. డిఎస్సిలో ఎంపికలో భాగమైన ఫిజికల్ డైరెక్టర్(స్కూల్ అసిస్టెంట్) విభాగం లో) జిల్లాలో ఉ న్న ఒకే ఒక్క పోస్టుకు అతను ఎంపికై ఆ కుటుంబంలో ఆనందాన్ని నింపారు. విద్యా శాఖలో ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తు న్న అభ్యర్థులు ప్రభుత్వం కేవలం 75 రోజుల్లోనే ఫలితాలను వెల్లడించి ఆ పేద అభ్యర్థి కుటుంబంతో పాటు జిల్లాలో ఎంపి కైన 386 కుటుంబాల్లోనూ ఆనందాన్ని నింపింది. అందు కోసం ఎంపికైన అభ్యర్థుల ఈనెల ఒకటి నుండి 5 వరకు జిల్లా విద్యాశాఖ వెరిఫికేషన్ ప్రారంభించగా జిల్లాలో బుదవా రం ఎస్జిటి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించింది.కాగా నేటి నుండి గురువారం ఐదవ తేదీ వరకు స్కూల్ అసిస్టెంట్ గా ఎ ంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించనుంది.జిల్లాలో ని రుద్యోగులకు ఆదర్శంగా నిలిచిన అభ్యర్థి సూర్యాపేట జిల్లా జాజిరెడ్డి గూడెం మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన చెరుకు తిరుపతయ్య – భారతమ్మ దంపతుల కుమారుడైన చెరుకు నాగేందర్ ఎం.పిఈడి ట్రైనింగ్ పూర్తి చేశాడు. అందు కు ప్రభుత్వం ఉద్యోగ వేటలో ఉన్న అతను ప్రభుత్వం ఆగష్టు 5న నిర్వహించిన పరీక్ష రాశాడు. కాగా ఈనెల 30 న తెల ంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో అతను ఫిజికల్ డైరె క్టర్ (స్కూల్ అసిస్టెంట్)పోస్టుకు ఎంపికయ్యారు.అట్టి పోస్టుకి 63 మార్కులతో టాపర్ గా నిలిచి సూర్యాపేట జిల్లాలో ఉన్న ఒకే ఒకటి పోస్టుకు నెంబర్ ర్యాంక్ సాధించడంతో ఎంపిక య్యారు. ఆయన తర్వాతి స్థానాల్లో పీఈటి పోస్టుకు 61.5 మార్కులతో మరో ఇద్దరు ఉమ్మడి జిల్లాలో ఎంపికయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**హుజూర్ నగర్, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సూర్యాపేట జి ల్లా హుజూర్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన పెసరమ ల్లి నరేష్ బాబు (32)గత కొన్ని సంవత్సరాల నుండి హుజూర్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటూ కోదాడ పట్టణంలోని మహాసిమెంట్ లారీ ట్రాన్స్‌పోర్ట్ నందు అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడని, తన విధులు ముగించుకొని ఈనెల 01న రాత్రి 9 గంటల సమయంలో తన యెక్క 05 ఈఈ 6560 నెంబర్ గల వాహనంపై హుజూ ర్ నగర్ కు వస్తుండగా మార్గమధ్యలో పట్టణంలోని మల్లన్న నగర్ కాలనీ వద్ద డివైడర్ వద్దకు రాగానే 05 యుఏ 7224 గల టిప్పర్ డ్రైవర్ మృతుడి వాహనానికి వెనుక నుండి డీకొ ట్టడంతో మృతుడి తలకు బలమైన గాయాలు తగిలి అక్కడి కక్కడే మరణించాడని మృతుని సోదరుడు పేసరమల్లి ఆదినా రాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 2 (మనం న్యూస్) :** పారుపల్లి గ్రామంలో బుధవారం మరణించిన పోలేపాక ఎల్లయ్య మరణానికి సంతాపం తెలియజేస్తూ పారుపల్లి గ్రామ కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు మరియు బిఆర్ఎస్ నాయకులు కాంసాని రాంరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ, దుంపల కిషన్ రెడ్డి, దుంపల సురేందర్ రెడ్డి, అముదాల సత్తి రెడ్డి, దయ్యాల విక్రమ్, దయ్యాల రమేష్, చెవ్వ చంద్రయ్య మరియు పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమగ్రాభివృద్ధికి పీఎంజేయూజిప అమలు

- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్):** గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ.ఎం.జే.యూ.జి.ఏ (ప్రధాన మంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్) కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పీ.ఎం.జే.యూ.జి.ఏ సంబంధించి రూపొందించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తు, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పీ.ఎం.జే.యూ.జి.ఏ పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనిని గిరిజనులు అధికంగా (50 శాతం కంటే ఎక్కువ) ఉన్న గ్రామాల్లో, 50 శాతం కంటే ఎక్కువ ఎస్టీ గ్రామాలు ఉన్న ఆస్పిరేషనల్ జిల్లాలలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పీ.ఎం.జే.యూ.జి.ఏ. క్రింద మారుమూల గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక చొరవతో అవసరమైన వసతులను కల్పించి స్పష్టమైన మార్పు సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పీ.ఎం.జే.యూ.జి.ఏ క్రింద ఆవాస్ యోజన ఇండ్ల నిర్మాణం, గ్రామీణ్ సడక్ యోజన ద్వారా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలు, ఇండ్లను గుర్తించి వాటికి విద్యుత్ సరఫరా చేయడం, అవసరమైన నైపుణ్య శిక్షణ, వైద్య సంరక్షణకు చర్యలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పాఠశాలల అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మొదలగు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కే. సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి ఏ. నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కార్యక్రమాన్ని పిల్లల సంరక్షణకు వినియోగించాలి

- జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి
- చైల్ హెల్ప్ లైన్ నెంబర్ 1098పై విస్తృత ప్రచారం
- పసి పిల్లల సంరక్షణపై సంతకాల సేకరణ ప్రారంభం




**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్):** పసి పిల్లల సంరక్షణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చిన్నారి కార్యక్రమాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని, పిల్లల సంరక్షణకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి, ఖమ్మం రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన చైల్ హెల్ప్ డెస్క్ దగ్గర గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రైల్వే స్టేషన్ లోని చైల్ హెల్ప్ డెస్క్ దగ్గర ₹చిన్నారి₹ పోస్టర్ ను జిల్లా సంక్షేమ అధికారి ప్రదర్శించారు. పిల్లల సంరక్షణ కోసం మనమంతా భాగస్వామ్యం కావాలని చేపట్టిన సంతకాల సేకరణ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్ హెల్ప్ లైన్ కట్టుదిట్టంగా పనిచేస్తుందని, పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, ఆన్ లైన్ వేధింపులు , మాదక ద్రవ్యాలు మొదలగు అంశాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు అందించాలని అన్నారు. పిల్లల శరీర మార్పులు, గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహనను చిన్నారి కార్యక్రమం ద్వారా కల్పించనున్నట్లు సంక్షేమ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, స్త్రీ–శిశు సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన కలెక్టర్




**ఖమ్మం, అక్టోబర్ 2 (మనం బ్యూరో):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలతో మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. మనలో ఉన్న అసహనాన్ని, అశాంతిని పారద్రోలేందుకు మహాత్మాగాంధీ బోధనలు ఎంతగానో దోహద పడతాయని, గాంధీ మార్గదర్శకాలను మనమంతా పాటించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నామ ముత్తయ్య, వరమ్మలకు మాజీ ఎంపీ నామ ఘన నివాళులు

**ఖమ్మం, అక్టోబర్ 2(మనం బ్యూరో):** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తల్లితండ్రులు స్వర్గీయ నామ ముత్తయ్య, వరలక్ష్మిలకు బుధవారం ఘనంగా నివాళ్లు అర్పించారు. నామ వరమ్మ నాల్గవ వర్ధంతి తో పాటుగా నేడు మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా వారి పితృదేవతలను గుర్తుచేసుకుంటూ ఖమ్మం లోని వారి నివాసం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సోదరులు నామ రామారావు, నామ శీతయ్య, నామ కృష్ణయ్య లతో కలసి ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో నామ ముత్తయ్య, వరమ్మల స్మృతి వనంలో వారి విగ్రహాలకు నివాళ్లు అర్పించారు. అక్కడే కుటుంబ సభ్యులతో కలసి కొద్దిసేపు గడిపారు తమ మాతృమూర్తి పరమపదించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా, అమ్మ ప్రేమ, వారికి చేసిన మార్గనిర్దేశం ఎప్పటికీ తమ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

## అమ్మే తొలి గురువు

తన అమ్మే తొలి గురువని నామ పేర్కొన్నారు. అమ్మ దగ్గర నుంచే అందర్నీ ఆదరించడం, సమాజ సేవ చేయడం నేర్చుకున్నానన్నారు. చిన్నతనంలోనే వ్యవసాయ పనులకు వెళ్లడం ద్వారా రైతుకూలీల కష్టనష్టాలు తెలుసుకోవటంతో పాటు, చిన్నప్పటి నుండి అమ్మ పడ్డ ఇబ్బందులు చూశానన్నారు. నలుగురు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్న పెద్ద కుటుంబాన్ని సాకడానికి అమ్మ అనేక పాట్లు పడ్డారని, ఆమె పడిన కష్టం వృధాగా పోలేదని బిడ్డలందరూ ఉన్నతంగా, ఉత్తమంగా ఎదిగామని చెప్పారు. తనకు అమ్మ అంటే ఎంతో ప్రేమని, అప్పట్లో ఏ ముఖ్యమైన పని మొదలు పెట్టినా.. అమ్మ కాళ్ళకు నమస్కరించిన తర్వాతనే ప్రారంభిస్తానని, ఎంత బిజీగా ఉన్నా.. అమ్మతో మాట్లాడిన తర్వాతనే తాను తన చేసుకునేవాడినని పేర్కొన్నారు.



## అమ్మ కష్టం వృధాగా పోలేదు, అమ్మ ఇచ్చిన రెండు రూపాయలతో..

'గేదెల జీతగాడు లేడని, 8వ తరగతి తర్వాత నాన్న నన్ను చదువుమాన్పించి గేదెల వెంట పంపించారని, అప్పుడు తన తోటి వారు బడికి వెళుతుంటే.. బాగా చదువుకోవాలనే సంకల్పంతో అప్పుడు అమ్మ దగ్గర రెండు రూపాయలు తీసుకొని పాల్వంచలో వారి మామయ్య ఇంటికి వెళ్లి, ఆయన తోడ్పాటుతోనే ఇంటర్ వరకు చదివాను. ఆ తర్వాత కేటీపీఎస్లో మూడున్నర కూలీగా ప్రస్థానం ప్రారంభించి, నేడు ఈ స్థాయికి చేరుకున్నాను. చిన్నతనంలో తన పైన ఎప్పుడైనా నాన్న ముత్తయ్య కోప్పడితే, వెంటనే అమ్మ కలుగజేసుకొని నచ్చజెప్పేదన్నారు. ఇప్పటి వరకూ నామ జీవితంలో అణువణువూ అమ్మ ఉన్నారని, నాన్న 1995లో మరణించిన తర్వాత.. 1996లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్టు ప్రారంభించి, అమ్మే అన్నీ తానే నడిపించి ఎందర్నో ఆదుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సమాజ సేవలో తల్లి గొప్ప కృషి

సమాజ సేవతో ఎందరికో జన్మనివ్వని అమ్మగా మారింది. ఆపదలో వున్నవారికి నేనున్నాంటూ అండగా నిలిచింది. తన పిల్లలు అభివృద్ధిలోకి రావాలని ఏ తల్లి అయినా కోరుకుంటుంది. కానీ.. వరలక్ష్మమ్మ మాత్రం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ తన బిడ్డలుగానే భావించి, సహాయ, సహకారాలు అందించడం ద్వారా వారి అభివృద్ధికి బాటలు వేసింది. వరలక్ష్మమ్మ నాడు తన భర్తతో పాటు రైతుగా అనేక కష్టాలు పడింది, ఆ కష్టాలను గుర్తు ఉంచుకొని, తరువాత పేద రైతుల కోసం బావులు తవ్వించడం, బోరు మోటార్లు పంపిణీ చేసి వారి కన్నీళ్లు తుడిచింది. ఎందరో పేద పిల్లలకు రూ. కోట్లు ఖర్చు చేసి విద్యా దానం చేసింది. సామాజిక సేవలో ఆమె కృషి అనిర్వచనీయం, 25 సంవత్సరాలుగా నామ ముతయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి ఆపన్నహస్తం అందించింది. ఎందరికో జీవనోపాధిని అందించారు. వందలాది గ్రామాల్లో బోర్ల ఏర్పాటు, వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా, రైతులకు పొలాల్లో బోర్లు, పొలాలకు వెళ్లటానికి డొంక, నూతన రహదారులు ఏర్పాటు, వరద, అగ్ని ప్రమాద బాధితులకు సహాయం, మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, విద్యార్థులకు సహాయం, వికలాంగులకు సైకిళ్లు, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ, కరోనా సమయం లో చేసిన సేవ కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ద్వారా నామ ట్రస్ట్ పేరు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.

# కట్టె కాలేదెట్టా ?



- మాయమవుతున్న శ్మశాన వాటిక
- ఇష్టారాజ్యంగా గ్రావెల్ తోలకాలు
- ఇప్పటికే సగం శ్మశానం మాయం
- అప్రమత్తం కాకుంటే భవిష్యత్తు ఇబ్బంది కరం

**చర్ల, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్మశాన వాటికలో ఇష్టానుసారంగా గ్రావెల్ తోలకాలను సాగిస్తున్నారు. స్థానిక అవసరాల పేరుతో సాగుతున్న ఈ దందా కారణంగా భవిష్యత్తులో 'కట్టె కాలడమే 'గగనంగా మారే పరిస్థితి నెలకొంది. శ్మశాన వాటికలో భారీ గోతులు పెట్టి తోలకాలను సాగిస్తుండటం, మరోపక్క ఆక్రమణల కారణంగా భవిష్యత్తులో శ్మశాన వాటిక కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి నగర్ కాలనీ శివారులో శ్మశాన వాటికకు రెవిన్యూశాఖ 12 ఎకరాల స్థలం కేటాయిం చారు. చర్ల, లక్ష్మికాలనీ గ్రామ పంచాయతీ వాసులు సుమారు10 వేల మందికి పైగానే ఈ శ్మశాన వాటికను ఉపయోగిస్తున్నారు. హిందూ, క్రిష్టియన్ మతాలకు చెందిన వారు మృతి చెందితే ఇక్కడే దహనం లేదా ఖననం చేస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత గల శ్మశాన వాటికకు గత కొన్నేళ్లుగా గ్రహణం పట్టింది. శ్మశాన వాటిక స్థలం నలు వైపులా వివిధ రకాల పేరుతో ఎవరికి వారు తీసుకున్నారు. ఏకలవ్య పాఠశాల నిర్మాణంతో కొంతబాగం, పట్టా భూముల పేరుతో మరికొంత భాగం, పేదల స్థలం ఆక్రమ ణలతో ఇంకొంత భాగం, గుట్టను ఆనుకొని గ్రావెల్ మాఫియా 20 అడుగుల మేర కంధకాలు తవ్వకాలు జరగడంతో ప్రస్తుతం శ్మశానం వాటిక పరిస్థితి ఐసు గడ్డ కథ మాదిరిగా తయారయింది. నాలుగు వైపులా నుండి చొచ్చుకొని రావడంతో చివరకు నాలుగు ఎకరాలలోపే మిగిలింది. ఈ ప్రాంతంలో నాణ్యమైన గ్రావెల్ ఉండటంతో కొంత మంది అక్రమార్కుల కన్ను దీనిపై పడింది. అవసరాల పేరుతో భారీ ఎత్తున గ్రావెల్ తోలకాలు జరపడంతో ఉన్న శ్మశాన వాటిక స్థలం మరింతగా కుచించుకుపోయింది. గ్రావెల్ తోలకాలను జేసిబి సహాయంతో సాగించడంతో 10 నుండి 15 అడుగుల లోతులో భారీ గోతులు ఏర్పడి ఆ భూమి నిరుపయోగంగా మారింది. చదునుగా ఉన్న స్థలం తవ్వకాలకు గురికావడం, మిగిలిన భూమిలో చెత్తా చెదారం ఉండి అపరిశు భ్రంగా మారింది. మరో వైపు లక్షల రూపాయలతో ప్రభుత్వం నిర్మించిన వైకుంట దా మంలో దహనం చేయడం, అస్తికల సేకరణ ఇబ్బందిగా మారడంతో మృత దేహాలను ఏకలవ్య పాఠశాలకు వెల్లే రహదారి పక్కనే దహనం, ఖననం చేస్తున్నారు. అధికా రులు ఆక్రమణలు, గ్రావెల్ తోలకాలను అడ్డుకోకుంటే భవిష్యత్ తరాలకు శ్మశాన వా టిక కరువవుతుంది. మనిషి చివరి మజిలీలో దహన పరిచేందుకు నాలుగు అడుగుల జాగా దొరికే పరిస్థితి ఉండదు. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, భవిష్యత్తు తరా లను ఉంచుకొని ప్రతి ఒక్కరూ శ్మశాన వాటికను పరిరక్షించుకోవాల్సిన అవసరముం దని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గ్రావెల్ తోలకాలు జరిపితే చర్యలు



శ్మశాన వాటిక స్థలం చర్ల గ్రామ పంచాయతీ నిర్వహణలో ఉన్నది. ఇకపై అక్కడ గ్రావెల్ త్రోలకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. ప్రజలు కూడా మాకు సహకరించి గ్రావెల్ తోలకాలను జరగకుండా చూడాలి. పొదలను తొలగించి శుభ్రం చేయిస్తాము. మరోసారి సర్వే నిర్వహించి శ్మశానం ఆక్రమణకు గురి కాకుండా చుట్టు ముళ్లకంచె ఏర్పాటు చేస్తాం.

## ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలి



భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని శ్మశాన వాటిక స్థలం ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే శ్మశానం కనుమరుగవుతుంది. గ్రావెల్ అక్రమ తవ్వకాలను అడ్డుకుంటాము. అక్రమ తోలకాలు జరిపే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి.

# జిపిఎస్ ట్రాకర్‌తో రాబందు సంచారం



**చర్ల, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** చర్లలో ఆదివారం జిపిఎస్ ట్రాకర్ తో ఓ రాబందు సంచరించిన అంశం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక నాయకుల కాలనీ శివారు ప్రాంతంలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠ శాల సమీపంలోని గుట్టపై రాబందు వాలింది. నీరసంగా ఓ రాయిపై కూ ర్చున్న రాబందును ఏకలవ్య నిర్మాణ కార్మికులు గమనించారు. అది ఎంత కూ కదలకుండా కూర్చోవడాన్ని గమ నించిన వారు చికెన్ ను కొనుగోలు చేసి పెట్టడంతో ఆకలితో ఉన్న రాబందు ఆహారం తిన్న తరవాత అక్కడి నుండి ఎగిరి వెళ్లిపోయింది. కాళ్లకు కెమేరాతో పాటు జిపిఎస్ ట్రాకర్ ఉండటంతో అది అదిలాబాద్ జిల్లా బెజ్జూ ర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద గల రాబందు సంరక్షణ కేంద్రం నుండి తప్పిపోయి వచ్చినట్లు భావిస్తున్నారు. రాబందుల సంఖ్య తెలుసుకునేందుకు అక్కడి అట వీశాఖ అధికారులు కాళ్లకు కెమెరా, జిపిఎస్ ట్రాకర్ ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. మానవాళికి మేలు చేసే రాబందు జాతి అంతరించి పోతు ఉడటంతో ప్రభుత్వం వాటి సంరక్ష ణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇం దులో భాగంగా వాటి జాతిని అభివృ ద్ధి చేసేందుకు కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. అదిలాబాద్ జిల్లా నుండి ప్రాణహిత, జయశంకర్ జిల్లా, ములు గు జిల్లా గోదావరి మీదుగా ఆకాశ మార్గం చూసుకుంటే చర్ల మండలం 100 కిలోమీటర్ల లోపే ఉండటంతో రాబందు ఇటువైపు వచ్చి ఉండవచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని మొల్కచర్ల మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనుఅన్నారు. సోమవారం మండల పరిధిలోని బంగారు కుంట తండా లో 155 వ గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం లో మహాత్మా గాంధీ చిత్రపటానికి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుర్ర శ్రీను మాటాడుతూ, సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలన్నా రు. ఈ కార్యక్రమం లో మొల్కచర్ల మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను బంగారిగుంట తండా గ్రామ పంచాయతి సెక్రటరీ బిక్షపతి ఫీల్డ్ అసిస్టెంట్ హరికృష్ణ ప్రసాద్ సీనియర్ మేట్ రంగా, బాలు, చిన్న, ఆంజనేయులు, తార్య అంగన్వాడి టీచర్ పద్మ, ఆశ వర్కర్లు లక్ష్మీ, ఝూన్సీ గ్రామ సిబ్బంది ముని హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ పార్టీ శ్రేణులతో కలిసి గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. అహింసా, శాంతి తన ప్రధాన అస్త్రంగా ఆనాడు ప్రజల్లో చైతన్యం కల్పించి దేశవిదేశాల్లో తన గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. నేడు రాహుల్ గాంధీ కూడా గాంధీ మార్గంలో ప్రజల మధ్య ఐక్యత శాంతి నెలకల్పాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ, శాస్త్రి ల స్ఫూర్తి తో ముందుకు పోవాలని సూచించారు. అనంతరం గాంధీ చౌక్ ఉమెన్స్ కాలేజీ దగ్గర నుండి ర్యాలీ గా మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిర్వహించి అక్కడ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్య నిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా ఐఎన్‌టియుసి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్,ఆఇ సెల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు రబ్బాని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, పల్లెబోయిన భారతి చంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఖ్రాఖ్రీఇ ఉపాధ్యక్షులు ఎండ్గ పాషా , జిల్లా ఆఇ సెల్ ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓబిసి సెల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఖైజర్ అబ్బాస్ బేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగ రాజు యాదవ్, మద్దినేని రమేష్ ,బోయిన వేణు, బచ్చలికూర నాగ, జెరిపోతుల అంజనీ కుమార్,నాయకులు గడ్డం వెంకటయ్య, నూకారపు వేంకటేశ్వరరావు, సంపటం నరసింహారావు, జహీర్ భాయ్,మందపల్లి నాగమణి,చిత్రవరపు నారాయణమ్మ, గంధం సీతామహాలక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, తోట దమయంతి,మహమూద్, చంద్రిక, జ్యోతి, సుజాత, షేక్ పాషా, రజి,బండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం, భూక్యా సురేష్ నాయక్, కమతం రామక్రిష్ణ, కందుల శ్రీనివాస్, అక్కినేని పూర్ణ చంద్రరావు, బడేమియా, జాని,కృష్ణయ్య,లాల్ సింగ్, పర్వత శ్రీనివాస్, ముజాహిద్దీన్, బెజ్జం గంగాధర్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ఆదర్శం



**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్):** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం కోసం అనేక మంది నాయకులు, ప్రజలు ఎన్నో త్యాగాలు చేసి బ్రిటిష్ వారిపై వీరోచితంగా పోరాడారని, అందులో మహాత్మా గాంధీ మహానీయులు, ప్రముఖులని అన్నారు. హింస మార్గం ద్వారా కాకుండా సత్యం, అహింస ద్వారా దేశా నికి స్వాతంత్ర్యం లభిస్తుందని గుర్తించి, అనేక సమస్యలు వచ్చినప్పటికి చివరి వరకు అవే సిద్ధాంతాలను విశ్వసించి మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు మహాత్మ గాంధీ అని అన్నారు. మహాత్మా గాంధీ తన జీవితంలో పాటించిన ఆదర్శాలు, ఆశయాలను భావి తరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికా రులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

- గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి
- గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**పెద్దపల్లి, అక్టోబర్ 02 (మనం ప్రతినిధి):** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామని అన్నారు. నేటి సమాజంలో మనం దరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని, గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. అనంతరం మహాత్మ గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహాత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి. సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, అక్టోబర్ 02 (మనం న్యూస్):** కాల్వశ్రీరాంపూర్ :మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలం లోని మంగపేట గ్రామం లో గాంధీజీ విగ్రహానికి మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ భారతదేశం కోసం అహింస మార్గంలో భారతదేశానికి స్వేచ్ఛ స్వతంత్రం గురించి ఆంగ్లేయులను ఫారదలిన సత్యహహింస మార్గంలో తన ప్రాణాలను కూడా లెక్కని చేయకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహా గొప్ప మహాత్మా గాంధీజీ వారి అడుగుజాడల్లో పనిచేయాలని ప్రతి ఒక్కరు కూడా గాంధీజీ ఆశయ సాధనలో కొనసాగాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరూర్ నగర్‌లో అమావాస్య సందర్భంగా అన్నదానం



**రంగారెడ్డి, అక్టోబర్ 02 (మనం న్యూస్) :** సరూర్ నగర్ పట్టణంలోని శ్రీ శ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ దేవాలయంలో అమావాస్య సందర్భంగా 500 మంది భక్తులకు గోల్డెన్ వాకర్స్ టీం (ఆర్యవైశ్య గ్రూప్) ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బంగారు మైసమ్మ దేవాలయంలో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు 200 మందికి పైగా అమావాస్య రోజు దాతల సహాయంతో 500 మందికి పైగా అన్నదానం జరుగుతున్నది. ఇది సరూర్ నగర్ పట్టణ చరిత్రలోనే గొప్ప సంకల్పం అని కొనియాడారు. హిందూ దేవాలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కారణంగా శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేరా బాలకిషన్ (బాలన్న), ఆకుల అరవింద్ కుమార్ కృషిని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ వాకర్స్ టీం సభ్యులు ఎన్టీఆర్ కృష్ణ నాగేష్ గుప్తా, కూర శ్రీనివాస్ గుప్తా, చోలే ఆనంద్ గుప్తా, పి వి టి మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కైరం కొండ, ధనంజయ నేత, చిక్క మల్లికార్జున్ నేత, కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ ట్రస్టు బోర్డు మెంబర్ బబ్బూరి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**వీణవంక, అక్టోబర్ 02 (మనం న్యూస్) :** రైతులు గత జూన్ నెలలో వేసిన వరి పంటను కోస్తున్నారు. మరికొందరు వాతావరణ ప్రతికూల ప్రభావంతో పంట కోత కొరకు ఆలోచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గత శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో సన్నవడ్ల సాగును మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రైతులకు క్వింటాల్‌కు కనీస మద్దతు ధరకు అధనంగా రూ.500లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సన్న వడ్లకు రూ.500లు బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత సీజనల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కాంటా వేసిన సమయంలో కొన్ని గ్రామాలలో రైతుల వద్ద నండి ఎక్కువ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.

# ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**దేవరకొండ,అక్టోబర్ 02(మనం న్యూస్) :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాం ధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి అధ్యక్షుడు ఎన్ వి టి , లీగల్ అడ్వైజర్ ఉమామహేష్ సభ్యులతో కలసి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను త రిమికొట్టిన సమరయోధుడు అని,సత్యం శాంతి అహింసలే చరిత పై చెరగని ముద్రవేసిన జాతిపిత అని, దేశ స్వతంత్రం కోసం అహర్నిశలు కష్టపడిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీని అన్నారు,1965 లో పాకిస్తాన్తో యుద్ధం చేస్తున్నప్పుడు భారత దేశ రైతులను మరియు సైనికులను చైతన్యవంతం చేయ డానికి లాల్ బహదూర్ శాస్త్రి నినాదం జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారని, భారత దేశానికి రెండు సంవత్సరాలు ప్రధానమంత్రిగా పని చేశారు అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి భాస్కర్, భాస్కర్ రెడ్డి, తాళ్ళ సురేష్, జయ రాములు, రాజకుమార్ రెడ్డి, వంగూరి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కానుగుల ఆంజనేయులు, సలీం, గోపాల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది నవీన్ గౌడ్, మహేందర్, అశోక్, జహంగీర్ పి ఈ టి రజిత, కిషన్, ఉమేష్, సాజిత్, శ్రీరాములు, పి ఈ టి రాంచరణ్, డాన్స్ మా స్టర్ జగన్, షాబుద్దీన్, నరేష్, బాలరాజు, అంజి, రాము, రాజ్ కుమార్, ప్రవీణ్, చక్రపాణి, క్రీడాకారులు కళాకారులు తదిత రులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘన నివాళి

**తిరుమలగిరి, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమీషనర్ మామిడి బుచ్చిబాబు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుదంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీ అడుగుజాడల్లో మనందరం నడవాలని హింసతో ఏమి సాదించలేమని అహింసవాదం తోనే ఏదైనా సాధించవచ్చని నిరూపించి బ్రిటీష్ వాళ్ళ చెర నుండి దేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రజల్లో మహాత్మగా పేరుగాంచిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, శానిటరీ ఇన్స్ పెక్టర్, ఎన్విరా న్మెంట్ ఇంజనీర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్‌లో సత్తా చాటిన శౌర్య

- ఇంటర్ స్కూల్ కాంపిటేషన్‌లో మెరిసిన కుర్రాడు
- సిల్వర్ మెడల్ సాధించి ముద్దాడిన ఈ.ఓం శౌర్య
- భవిష్యత్తులో స్వర్ణపతకం సాధించాలని అభిలాష




**రంగారెడ్డి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** ఎల్బీనగర్ ,నవోదయ కాలనీకి చెందిన ఈ.. ఓం.శౌర్యం ఏ.హెచ్.పీ.ఎస్. స్కూల్ లో 6వ తరగతి చదువుతున్నాడు. చదువుల్లో ఎప్పుడూ ముందువరుసలో వుంటాడు. దీనితోపాటు ఆటల్లో కూడా ఆసక్తిని చూపుతున్నాడు.ఈ క్రమంలోనే ఏ.హెచ్.పీ ఎస్. స్కూల్ నుంచి ఢిల్లీలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ కాంపిటేషన్ 2024లో పాల్గొన్నాడు.. ఈ కాంపిటేషన్ లో పాల్గొనడం శౌర్యకు తొలిసారి కావడం విశేషం. కాగా ఈ కాంపిటే షన్‌లో దాదాపు 10,000 స్కూల్స్ పార్టిసిపేట్ చేయగా.పోటీలో 72 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో శౌర్య సిల్వర్ మెడల్ సాధించడం విశేషం.కాగా బ్యాట్ మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ చేతుల మీదుగా శౌర్య సిల్వర్ మెడల్ అందుకోవడం గమనార్హం.

# ఉరూరా మొదలైన పూల పండుగ



**తుంగతుర్తి, అక్టోబర్ 2(మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఉరూరా మొదలైన పూల పండుగ వివిధ గ్రామాలలోని అడపడుచులు అందంగా బతుకమ్మను అలంకరించుకొని పిల్లాపాపలతో బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధించే పెద్ద పండుగని తెలంగాణ రాష్ట్రంలో సంస్క ృతి నాగరికత, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగ వివిధ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ జరుపుకునే పూల పండుగ. ఈపూల పండుగ ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలు పెట్టి సద్దుల బతుకమ్మతో ముగిసిపోతుందని కావున ఈతొమ్మిది రోజులు ఆడపడుచులు ఘనంగా పూల పండుగను అత్యంత అందంగా ఆలంకరించి ఆటపాలతో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకుంటామని అనంతరం బతుకమ్మలను నీటిలో వదిలి మళ్లీ రావమ్మా అని పూలజు చేస్తామని పలువురు మహిళలు తమ అనందాన్ని తెలియజేశారు.







మహాత్మా గాంధీజయంతిని పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఏక్తా 86 సభ్యులు.. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు , సిబ్బందికి పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు.

– హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్)

## తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి



**తిరుమలగిరి(సాగర్) అక్టోబర్ 2 (మనం న్యూస్) :** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఎమ్మార్వో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. అదే విధంగా శాంతిని, సత్యాన్ని ప్రబోధిస్తూ, మతసామరస్య కోసం, సమానత్వం కోసం, పేదల సంక్షేమం కోసం అనుక్షణం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ గాంధీ అన్నారు. ఆయన చూపించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, జూనియర్ అసిస్టెంట్‌లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలో గాంధీ జయంతి వేడుకలు



**నాగార్జున సాగర్, అక్టోబరు 2 (మనం న్యూస్) :** నాగార్జున సాగర్ పైలాన్ గాంధీ బజార్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పైలాన్ కాలనీ గాంధీ బజార్ వర్తక సంఘం వారు మాట్లాడుతూ గాంధీజీ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని గాంధీజీ వేసిన బాటలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంగలి జంగయ్య, ముజీబ్, దర్శి శ్రీనివాస్, ఆత్మకూరు మణికంఠ, చిన్ని సంతోష్, నీలా రఘునందన్, కేదాస్ నాగరాజు , రవిశంకర్, నాసర్, రమణారెడ్డి, చంద్రకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మనం



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**టేకుమట్ల,అక్టోబర్ 02(మనం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై గోగికారి ప్రసాద్ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ జయంతి వేడుకను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ మన భారతదేశం ఆంగ్లేయుల ఆధీనంలో ఉన్నప్పుడు భారతదేశంపై ఆంగ్లేయుల అరాచకాల, దోపిడి పాలన నుండి విముక్తి కొరకు ఎందరో మహనీయులు పోరాటలలో భాగంగా మన భారత స్వాత ంత్రం కోసం మోహన్ దాస్ కరంచంద్ గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రార ంభించి శాంతి మార్గాన్ని ఎంచుకొని శాంతితో భారత దేశానికి స్వాతంత్రం తెచ్చుకో వాలని ఉద్దేశంతో శాంతి యుతంగా భారతదేశానికి స్వాత ంత్రం తెచ్చిన మహనీయు డు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఫలితంగా 1947 అర్ధరాత్రి భారతదేశానికి స్వా తంత్రం తెచ్చినందుకుగా ఆయనకు భారతదేశమంతటా జాతిపిత గాంధీకి అక్టోబర్ 2 పుట్టినరోజున ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజును ఘనంగా భారతదేశ ప్రభుత్వ శాఖ కార్యాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్ తో పాటు ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, హోంగార్డ్ గంగరాజు, పారా లీగల్ వాలంటీర్ అంబాల రమేష్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం

- ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్) :** జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాట అనుసరణీయమని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గాంధీ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి అధికారులతో కలిసి ఎస్పీ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించిన ఘనత గాంధీదేనన్నారు.ప్రతి ఒక్కరూ సహనం, ఓర్పుతో ఉంటే సమాజమంతా శాంతియుతమవుతుందని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఆర్ ఎస్సై శివ, సీసీ ఫసియొద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో మొదలైన పూల పండుగ



**మల్హార్, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మండలంలోని ప్రతి పల్లెలో పూల జాతర మొదలైంది, పల్లెలు పట్నాలు ఉయ్యాల పాటలతో మార్మోగుతున్నాయి. తెలంగాణ ఆడపడుచుల ఆటపాటలతో మారుమ్రోగుతున్నాయి. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మ లతో ఆటలు ఆడుతున్న తెలంగాణ ఆడపడుచులు సీతాకోక చిలు కల గుంపులను మరి పిస్తున్నాయి.తెలంగాణ సంస్కతికి చిహ్నం బతుకమ్మ పండుగ. రంగురంగుల పూలతో ప్రతి గ్రామం శోభా యమానంగా మారిపోయింది. ప్రపంచంలో పూలను పూజించే అ రుదైన పండుగ బతుకమ్మ పండుగ జీవితమంతా సంతో షంగా సాగిపోవాలనేది బతుకమ్మ పండుగ ఆంత ర్యం. గునుగుపూలు తం గేడుపూలు పట్టుకవచ్చి బంతి చామంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చుతారు సాయంత్రం ఇంటి ముందు,సమీపంలో ఉన్న దేవాలయాలు చెరువుల వద్ద మహిళలంతా గుమిగూడి పాట లు పాడుతూ బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. బతుకమ్మలను చెరువులలో కుంటలలో సాగనంపిన తర్వాత నువ్వులు బియ్యం పల్లీల తో చేసిన సత్తు ముద్దలను మహిళలు నైవేద్యంగా భావించి ఒకరికొకరు వాయినం ఇచ్చిపుచ్చు కుంటారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల,అక్టోబర్ 02(మనం న్యూస్) :** అహింసా మార్గాన్ని ఎంచుకొను పోరాటాలు చేసిన మహనీయుడు గాంధీజీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. 155 వ మహాత్మా గాంధీ జయంతి ని మండల అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశాన్ని దాస్య సుంకాలను తెంపి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి అహింస పద్ధతులో అనేక పోరాటాలు చేసి దేశ స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య ,బుర్ర లక్ష్మణ్ గౌడ్, అల్లం కొండ కుమార్ ,మార్కెట్ డైరెక్టర్ మెరుగు లక్ష్మి ,మండల కో ఆప్షన్ సభ్యులు నుండి రాజమహమ్మద్ ,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమే ప్రభుత్వ లక్ష్యం

- మానవ వ్యర్థాలతో ఎరువు తయారీ
- ఎరువులు ఉత్పత్తి చేసి విక్రయించాలి
- అభివృద్ధికి అందరి సహకారం కావాలి
- సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
- రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





**హుస్నాబాద్,అక్టోబర్ 2,(మనం న్యూస్):** పర్యావరణహితమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రవాణా, బీ.సీ. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం ఆయన పర్యటించారు. గాంధీ జయంతి సందర్భంగా తొలుత గాంధీ చౌక్లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం గాంధీ జంక్షన్ సుందరీకణకు శంకుస్థాపన చేసారు. వికలాంగులకు స్కూటీలు అందజేసారు. ఎల్లమ్మ చెరువు సమీపంలో ప్రియదర్ గ్రీన్ ఎన్విరాన్ ప్రైవేట్ లిమిటేడ్ ఆధ్వర్యంలో ఒక ఎకరం స్థలంలో రూ.1 కోటి 10 లక్షల వ్యయంతో నిర్మించిన మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంటును మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మానవ వ్యర్థాల నుండి సాంకేతికంగా రైతులకు ఉపయోగపడే విధంగా ఎటువంటి మందులు కలపకుండా ప్రకృతి విధానంలో పరిశుభ్రంగా చేసేలా ఎఫ్ఎస్టిపిని ప్రారంభించుకున్నాం అన్నారు. దీని పై ఎటువంటి అపోహలు ఉండొద్దు అన్నారు. ఘన, ద్రవ రూపంలో వాసన రాదు అన్నారు. బయటి వాతావరణం అపరిశుభ్రం అవుతుందని ఎలాంటి అపోహలు ఉంచుకోవద్దు అన్నారు. పట్టణానికి అవసరమైన వ్యర్థాలు, ఎరువులు ఇచ్చే విధంగా శుద్ధి చేసుకుని ఎఫ్ఎస్టిపి కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ఎఫ్ఎస్టిపి ఇక్కడికి తీసుకువచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇది నేను తీసుకువచ్చింది కాదన్నారు. పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలియజేసారు. మంచి కార్యక్రమం జరిగినపుడు అందరం జ్ఞాపకం చేసుకోవాలన్నారు. హుస్నాబాద్ ప్రజల డ్రైనేజీ సమస్య, రోడ్ల సుందరీకరణ అన్ని పూర్తి చేస్తామన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పారిశుధ్య కార్మికులు ఒక సేవకులుగా అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండటానికి మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వాళ్లకి పనిభారం తగ్గుతుందన్నారు. ప్రజలకు శుభ్రత పట్ల అవగాహన లేక మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది శ్రమ పడుతున్నారన్నారు. సేవకులను అందరం సన్మానం చేసుకోవాలన్నారు. హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్పర్సన్ అయిలేని అనితారెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ రవికుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, పున్న లావణ్య, వాల సుప్రజ, భూక్య సరోజన, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, పట్టణ మాజీ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, అక్కనపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, నాయకులు రాచకొండ చక్రధర్రావు, కూన విశ్వతేజ, తదితరులున్నారు.

### సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎంగిలి పూల బతుకమ్మ పండుగకు ఆయన హజరైనారు. ఈ సందర్భంగా మహిళలతో ముచ్చటించారు. చిన్నారులు మంత్రి పొన్నంతో సెల్ఫీలు తీసుకున్నారు. మహిళలు సైతం మంత్రితో సెల్ఫీలు దిగారు. మన సంస్క ృతి, సంప్రదాయాలను మరింత ముందుకు తీసుకెళ్ళేలా సామూహికంగా బతుకమ్మ ఆడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ప్రేమిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకోవాలని మంత్రి పొన్నం సూచించారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే మహిళా శక్తి కార్యక్రమం



- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**కాటారం, అక్టోబర్ 2 (పమనం న్యూస్) :** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే మహిళా శక్తి ప్రోగ్రాంను ఏర్పాటు చేసినట్లు, వారిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ప్రారంభించారు.అనంతరం మహిళలు తయారు చేసిన వంటకా లను రుచి చూశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముం దుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్ట డం జరిగిందని తెలిపారు.మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తా యని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.ఈ క్యాం టీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదపడతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహి ళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నా రు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మా యాంక సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, డిపిఓ నారాయణ రావు, కాటారం తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో వీరస్వామి, ఐకెపి ఎపిఎం లవ కుమా ర్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ రఘురాం నా యక్, మాజీ ఎంపిటిసి రూప ఓం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వావలంబన కోసమే మహిళా శక్తి ప్రోగ్రాం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మహదేవ్పూర్, కాటారం మండలాలలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం



**మహాదేవపూర్,అక్టోబర్ 02(మనం న్యూస్) :** మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మహదేవ్ పూర్ మండలకేంద్రంలోనీ కొమురం భీం సెంటర్ లోను, కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు.అనంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూమహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తాయని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదపడతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, డిపిఓ నారాయణ రావు,మహాదేవపూర్ కాటారం మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ స్ఫూర్తితో ముందుకెళ్లాలి



- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,అక్టోబర్ 2 (మనం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి వ్యాపార కూడలిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత దేశానికి స్వసంత్రం రావడానికి గాంధీ ఎంతగానో కృషి చేశారని, అహింస మార్గంలో నడుస్తూ బ్రిటిష్ సామ్రాజ్యంపై అనేక పోరాటాలు చేసి స్వతంత్ర పోరాటంలో తన వంతుగా బాధ్యత వహించి స్వతంత్రాన్ని సాధించాడని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంథని నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, గత తొమ్మిది సంవత్సరాల కాలంలో హత్య రాజకీయాలు అనేకంగా జరిగాయని శ్రీధర్ బాబు ఆరోపించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కార్యకర్తలు, ప్రజలే తన బలమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారులతో ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి చెందిన వందమంది మహిళలకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పది రోజులపాటు తన సొంత ఖర్చులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఒక ఇండస్ట్రీ ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు దీంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందుతారని, నాలుగు కోట్ల రూపాయలతో అన్ని హంగులతో, నూతన టెక్నాలజీని ఉపయోగించి ఐటిఐ భవన నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాన్ సింగ్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నారాయణ, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి,కాటారం తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీ ఓ వీరస్వామి, సబ్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మహా ముత్తారం,అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మండలం లోని గ్రామ పంచాయతీలలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గాంధీజీ కలలు అన్న గ్రామ స్వరాజ్యం సహకారం చేయ డమే లక్ష్యంగా ప్రతి యువకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని భారత స్వాతంత్రం ఉద్యమాన్ని అహింసా పద్ధతిలో నడిపి స్వాతంత్ర ఫలాలను దేశ ప్రజలకు అందించిన మహా గొప్ప త్యాగశీలి అని.నేటి యువత మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ,ఆశ వర్కర్లు సెర్ప్ వివో ఏ లు గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పిస్తాం

- ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**గరిడేపల్లి,అక్టోబర్ 02(మనం న్యూస్) :** అర్హత ఉండి పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పిస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ,ఏపీవో ఆర్ సురేష్ అన్నారు.బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం తో పాటు గ్రామపంచాయతీ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గ్రామపంచా యతీ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ సరోజ,అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది.2025 -2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్తగా చేయవలసిన పనుల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ పీ ఓ ఆర్ సురేష్ మాట్లాడుతూ. ...ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంకుడు గుంతలు,పశువుల షెడ్లు తదితర పనులకు సంబంధించిన దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత ఉండి పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని నూతన జాబ్ కార్డుల కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శుల నుంచి దరఖాస్తులు చేసుకొని వాటిని మండల ఆఫీసులో అందించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మౌలానా,పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు,ఫీల్డ్ అసిస్టెంట్ సరిత,బిల్ కలెక్టర్లు నర్సిరెడ్డి, సతీష్,వెంకన్న అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు,వివోఏలు,ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాపూజీకి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ

**సూర్యాపేట, అక్టోబర్ 02 (మనం ప్రతినిధి) :** మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పురస్కరిం చుకొని బుధవారం జిల్లా పోలీసు కా ర్యాలయంలో అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు మహాత్ముని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పినరసింహ చారి ఆర్ఐ నారాయణ రాజు, నరసింహ, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ పాందరి, ఆర్ఎస్ఐలు, ఎస్బిఐ డీసిఆర్బి ఎస్ఐలులు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్ముడికి ఘనంగా నివాళి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (మనం న్యూస్):** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

# బీజేపీకి ఉద్వాసన పలకండి

మొదటి పేజీతరువాయి...

ఏమి జరుగుతోందో చూడవలసి ఉంటుంది' అని ప్రియాంక సూచించారు. మోడీ ప్రభుత్వం కొద్ది మంది పారిశ్రామికవేత్తల ప్రయోజనార్థమే పని చేస్తున్నదని ప్రియాంక ఆరోపిస్తూ, బిజెపి నేతృత్వంలోని కేంద్రం 'సర్వాన్ని అంబానీకి, అదానీకి' ఇచ్చినందున ఉద్యోగావకాశాలు కల్పించలేకపోతోందని విమర్శించారు, 'అన్ని రేవులు, భూమి, పరిశ్రమలు, విమానాశ్రయాలను బడా పారిశ్రామికవేత్తల పరం చేశారు' అని ఆమె అన్నారు. ఇప్పుడు చిన్న వాణిజ్య సంస్థలు, వ్యవసాయ రంగం నుంచి ఉద్యోవకాశాలు సృష్టించలేరని ఆమె పేర్కొన్నారు. 'అది(బిజెపి ప్రభుత్వం) ఉపాధి కల్పన పని చేయజాలదు, ఎందుకంటే దాని విధానాలు దానికి వ్యతిరేకంగా ఉన్నాయి' అని ప్రియాంక ఆరోపించారు. అగ్నిపథ్ పథకం గురించి ప్రియాంక ప్రస్తావిస్తూ, అగ్నివీర్‌లకు ఎటువంటి పింఛనూ లభించదని, వారు నాలుగు సంవత్సరాల సర్వీస్ అనంతరం ఉద్యోగం కోసం మళ్లీ వెతుకులాడవలసి ఉంటుందని అన్నారు. 'మీకు మోడీజీ ఇచ్చింది ఇదే' అని ఆమె



అన్నారు. 'కుటుంబ పరిచయ పత్రం' పథకంపై బిజెపి ప్రభుత్వాన్ని ప్రియాంక విమర్శిస్తూ, అది ప్రజలను ఎన్నో ఇబ్బందుల పాల్జేసిందని చెప్పారు. 'మిమ్మల్ని పది సంవత్సరాలు తప్పుదోవ పట్టించారు. పది సంవత్సరాలుగా రైతులు, జవాన్లు, మల్లయోధులు, మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని మీరు చూస్తున్నారు' అని ఆమె అన్నారు. ప్రస్తుతం రద్దు అయిన మూడు వ్యవసాయ చట్టాల గురించి ప్రియాంక ప్రస్తావిస్తూ, రైతాంగానికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. 'ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయించిన నిరసనకారులైన రైతులను కలుసుకునేందుకు మోడీ ఐదు నిమిషాల పాటు అయినా బయటకు రాలేకపోయారు' అని ప్రియాంక విమర్శించారు.

# దేశ శ్రేయోవృద్ధికి స్వచ్ఛ భారత్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (మనం న్యూస్):** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. 21వ శతాబ్దంలో అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ప్రజా ఉద్యమం స్వచ్ఛ భారత్ అని స్పష్టంచేశారు. ప్రజా ఆరోగ్యం, ప్రజా సంక్షేమంపై ఈ కార్యక్రమం ఎనలేని ప్రభావం చూపిందని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. చీపురు చేతబట్టి చిన్నారులతో కలిసి పరిసరాలు శుభ్రం చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు, ప్రభుత్వాలు



వచ్చినా.. స్వచ్ఛ్‌ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్‌ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. సేవా పఖ్వాడాలో భాగంగా కేవలం 15 రోజుల్లో 27 లక్షలకుపైగా స్వచ్ఛతా వేడుకలు జరిగాయని, 28 కోట్ల మందికిపైగా జనం భాగస్వాములయ్యారని తెలిపారు. దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించారని వివరించారు. నిరంతర ప్రయత్నాలే మన దేశాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతాయని తేల్చిచెప్పారు. మరో వెయ్యి సంవత్సరాల తర్వాత అప్పటి మనుషులు 21వ శతాబ్దం నాటి భారతదేశం గురించి మాట్లాడుకుంటే, అందులో స్వచ్ఛ భారత్ ప్రస్తావన తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్, అమృత్ 2.0 మిషన్ల కింద రూ.10,000 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. ఇందులో తాగునీరు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

### స్వచ్ఛ భారత్‌పై ప్రశంసల వెల్లువ

స్వచ్ఛ భారత్ మిషన్‌కు పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. వీరిలో టాటా ట్రస్టు ఛైర్మన్ రతన్ టాటా, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అధనమ్ ఘెబ్రెయాస్, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రెసిడెంట్ మసాట్సుగు అసకవా, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవి శంకర్ తదితరులు స్వచ్ఛ భారత్ మిషన్ను కొనియాడారు. ఇదిలావుంటే, బుధవారం జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్, ఆలియా భట్, ఆర్. మాధవన్, మానుషి ఛిల్లార్, టిస్కా చోప్రా, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఉత్తమ్‌కు రాహుల్ పరామర్శ
### మంత్రికి ఫోన్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత

**న్యూఢిల్లీ, అక్టోబరు 2 :** రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విచారం వ్యక్తం చేశారు. పురుషోత్తమ్‌రెడ్డి మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్‌కు రాహుల్ ఫోన్ చేసి పరామర్శించారు. పురుషోత్తమ్‌రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ లేఖనూ పంపారు. తండ్రిని కోల్పోయినందుకు మీ బాధను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు.

## హెలికాప్టర్ కూలి ముగ్గురు దుర్మరణం

**పుణె, అక్టోబర్ 2 :** మహారాష్ట్రలోని పుణెలో ప్రమాదం చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన క్షణాల్లో ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఉదయం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఇద్దరు పైలెట్లు, ఓ ఇంజినీర్ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా నడిచే ఓ ప్రైవేట విమానయాన సంస్థకు చెందిన హెలికాప్టర్.. ఈ ఉదయం పుణె లోని ఆక్స్‌ఫర్డ్ గోల్ఫ్‌క్లబ్ హెలిప్యాడ్ నుంచి ముంబయిలోని జుహు ప్రాంతానికి బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే అది బవ్దాన్‌లోని కొండల ప్రాంతాల్లో కూలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. విపరీతమైన పొగ మంచు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంలో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు.

## న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం
### ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :** దేశ రాజధాని న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం రేపాయి. దేశ చరిత్రలో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు ఢిల్లీ పోలీసులు. ఢిల్లీలో సోదాలు నిర్వహించిన పోలీసులు ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కొకైన్ విలువ దాదాపు రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. డ్రగ్స్ మహమ్మారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా చూడటంలో భాగంగా ఢిల్లీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు బుధవారం అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ ఆట కట్టించారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ 2,000 కోట్ల విలువైన 560 కేజీల కొకైన్‌ను స్వాధీనం చేసుకుందని పోలీసులు వెల్లడించారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ లింకులపై ఆరా తీస్తున్నారు. గత కొన్నేళ్లలో రిపోర్టులు పరిశీలిస్తే కాలేజీ విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు బానిస అవుతున్నారు. తెలిసి తెలియని వయసులో డబ్బు ఆశ చూపడంతో యువత మత్తు పదార్థాల బారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.

## ఇరాన్‌కు ప్రయాణాలు మనుకోవాలి : కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :** ఇరాన్ ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. మంగళవారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఈనేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. 'యుద్ధ ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్నవారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి' అని కేంద్రం పేర్కొంది.

# డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టు

### హైడ్రాను నడిపిస్తోంది రేవంత్ కాదు.. రాహుల్..
### కూల్చివేతలకు కేంద్రం మద్దతు ఉందనిపిస్తోంది
### మంత్రివర్గ విస్తరణ చేసుకోలేని దద్దమ్మ రేవంత్
### కూల్చివేతల బాధితులకు అండగా ఉంటాం
### మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ ఆరోపణలు



**హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డబ్బుసంచుల కోసం తెరపైకి తెచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆయనే వెనక ఉండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలను నడిపిస్తున్నది కూడా సీఎం రేవంత్‌రెడ్డి కాదని, రాహుల్ గాంధీయేనని తెలిపారు. ఈ కూల్చివేతలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉందన్న అనుమానం కలుగుతోందన్నారు. హైడ్రాపై ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించడం కేంద్రానికి తెలియకుండానే జరుగుతుందా? అని ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడారు. 'కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. బాధితుల కష్టాలు పట్టవు. వారు చేసేది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్'' అని విమర్శించారు. మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్కు అప్పగిస్తారో త్వరలో బయటపెడతానన్నారు. 2400 కిలోమీటర్ల నమామిగంగ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు ఖర్చయితే.. 55 కిలోమీటర్లున్న మూసీ ప్రక్షాళనకు రూ.1.50 లక్షల కోట్లు ఎందుకవుతుందని ప్రశ్నించారు. పేదలకు కష్టం వస్తే వాలిపోతానని ఎన్నికల సమయంలో చెప్పిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు పేదల ఇళ్లను బుల్డోజర్లతో తొక్కిస్తుంటే ఎక్కడ చచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మంత్రులు అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి దమ్ముంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో ఎటువంటి సెక్యూరిటీ లేకుండా పర్యటించి ప్రజలను ఒప్పించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. 'మంత్రివర్గ విస్తరణ చేసుకోలేని దద్దమ్మ రేవంత్‌రెడ్డి.. రాష్ట్రాన్ని బాగుచేస్తానని బయలుదేరాడు' అని కేటీఆర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య సమన్వయం లేదన్నారు.

### మూసీ, హైడ్రా బాధితులకు అండగా ఉంటాం

కాంగ్రెస్ ప్రభుత్వ మూర్ఖపు చర్యలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ అన్నారు. మూసీ, హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బుధవారం తెలంగాణ భవన్లో హైడ్రా, మూసీ బాధితులతో ఆయన మాట్లాడారు. వారికి న్యాయపరంగా సాయం చేసేందుకు తమ వద్ద న్యాయవాదుల బృందం ఉందన్నారు. అన్ని అనుమతులున్నా.. ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. కాగా, రాష్ట్ర క్యాబినెట్లో రెండోస్థానంలో ఉన్న ఓ మంత్రి.. బుధవారం నగరంలోని ఓ హోటల్లో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీతో సమావేశమయ్యారని కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో సునీల్ కనుగోలు కూడా పాల్గొన్నారని తెలిపారు. అదానీతో కాంగ్రెస్ దోస్తీ చేస్తుందా? లేక రాయదుర్గంలోని విలువైన 84 ఎకరాల ప్రభుత్వ భూమిని అదానీకి కట్టబెట్టే కుట్ర చేస్తున్నారా? అని ప్రశ్నించారు.

# పేదల జోలికొస్తే ఖబర్దార్!

**హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూ స్):** మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజల కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భరోసా కల్పించా రు. మూసీ సుందరీకరణలో నిర్వాసితులవు తున్న కుటుంబాలను బాధితులను పరామ ర్శించారు. అంబర్‌పేట్ నియోజకవర్గంలోని ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్ నుంచి తుల సి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకు బస్తీల్లో నిర్వాసితులను స్వయంగా కలిసి, వారి గోడు ను ఆవేదనను విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాల కూల్చివేత పేరిట రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి న ధ్వంసరచన కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని కేంద్ర అన్నారు. హైడ్రా పేరిట సర్కారు సాగి స్తున్న పేద ప్రజల బతుకులను ఛిద్రం చేస్తోందని తెలిపారు. పైసా పైసా కూడబెట్టి కట్టుకు న్న ఇండ్లు కండ్లముందే చెదిరిపోతుంటే ప్రజలు గుండెబరువుతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో తమ ఇళ్లను కూల్చేసేందుకు అధికారులు మార్క్ చేశారని, బాధిత ప్రజలు కేంద్రమంత్రికి గోడు వెళ్లబోసుకున్నారని చెప్పారు. మూసీ పరివా హక ప్రాంతాల ప్రజల బాధ చూస్తుంటే ఆవే దన కలుగుతోందని కిషన్ రెడ్డి అన్నారు పేదల ఇండ్లను కూల్చేందుకు బుల్డోజర్లు రావాలంటే తమపై నుంచి పోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందుగా పేద ప్రజలకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లు కూలగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్ప టికే కొన్ని ప్రాంతాల్లో పేదల ఇండ్లు కూల్చివేసిందని, ప్రజలకు ప్రభుత్వం ఇవ్వకపోగా.. ప్రజలు తమ కష్టార్జితంతో ఒక్కో ఇటు క పేర్చుకుని కట్టుకున్న ఇండ్లను కులుస్తారా అంటూ మండిపడ్డారు. బస్తీ లు, మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇండ్లు కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికి కూడా లేదని.. గతంలో మాజీ సీఎం కేసీఆర్ మూసీ సుందరీకరణ పేరుతో ఒక కార్పొరేష న్ ఏర్పాటు చేసి, హైడ్రా తరహాలోనే కూల్చివేతల కోసం ఇండ్లపై మార్కిం గ్ చేశారని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ నాన్చివేత ధోరణితో మభ్యపెట్టి, ఒక్క పేదవాడికి ఇల్లు ఇచ్చిన పాపాలన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50వేల కోట్లు ఖర్చు పెడుతామంటు గొప్పలు చెప్పుకుంటోందని ఎద్దేవా చేశారు. అయితే, నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అందులో 50వేల కోట్ల రూపాయల నిధులతో ఇల్లు లేని పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్లు కూలుస్తామంటే ఊరుకునే ప్రసక్తేలేదంటూ హెచ్చరిక జారీచేశారు. గతంలో అంబర్ పేటలో పేదల కోసం ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు నిర్మించి, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడంతో పాటు రేషన్ కార్డులు ఇచ్చి హౌస్ నెంబర్లు కల్పించామని చెప్పారు.

## ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య

మొదటి పేజీతరువాయి...

ఇచ్చాడు. ఆ లేఖ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ పేరుతో ఉంది. అందులో శ్రీరంగానగర్, బికనీర్, జోధ్‌పూర్, కోట, బుంది, ఉదయర్‌పూర్, జైపూర్‌తో సహా పలు స్టేషన్‌లలో బాంబు దాడులు జరగనున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. బీఎస్ఎఫ్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ బలగాలు రైల్వేస్టేషన్‌లలో తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అలాగే జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## స్థానికత ఆధారంగా కేటాయింపులు జరపాలి
### గాంధీభవన్ ఎదుట జీవో 317 బాధితుల ఆందోళన
### కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలన్న బాధితులు

**హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లో భాగంగా తీసుకొచ్చిన జీవో 317 ద్వారా తీవ్రంగా నష్టపోయామంటూ బాధిత ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో జీవో 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, కానీ పది నెలలైనా ఆ హామీని అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికత ఆధారంగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేస్తూ బాధిత ఉద్యోగులు బుధవారం గాంధీభవన్‌ను ముట్టడించారు. గాంధీభవన్ ఎదుట రోడ్డుపైన ఉద్యోగులు బైఠాయించి నిరసన తెలి పారు. జీవో 317కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగి చదువుకున్న ప్రాంతాన్ని స్థానికతగా పరిగణించాలని, అలాకాకుండా సంబంధం లేని ప్రాంతాల్లో ఉద్యోగుల కేటాయింపులు జరిపి తమ భవిష్యత్తును ఆందోళనకరంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు గాంధీభవన్ వద్ద మోహరించారు.

### నిర్ణయం తీసుకోకపోవడంపై ఆగ్రహం

జీవో 317 బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారు. బాధిత ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించిన ప్రభుత్వం.. వాటి పరిష్కారానికి సంబంధించిన బాధ్యతలను మంత్రివర్గ ఉపకమిటీకి అప్పగించింది. ఈ కమిటీ పలుమార్లు సమావేశమైనప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దాదాపు ఎనిమిది నెలలైనా ఈ అంశంపై నిర్ణయం తీసుకోకపోవడంతో ఆగ్రహించిన బాధిత ఉద్యోగులు ప్రస్తుతం ఆందోళనబాట పట్టారు.

### పరిష్కారానికి మంత్రి, మహేశ్‌గౌడ్ హామీ

ఆందోళన చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ గాంధీభవన్ లోపలికి పిలిచి చర్చలు జరిపారు. జీవో 317పై ప్రభుత్వం సబ్‌కమిటీని నియమించిందని, పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ నెల 3న సబ్‌కమిటీతో ఉద్యోగ సంఘాల భేటీ ఉంటుందని హామీనిచ్చారు. దీంతో ఉద్యోగులు ఆందోళనను విరమించారు.

మనం



# పొట్టిపోరుకు సై

## నేటి నుంచి మహిళల టీ20 వరల్డ్ కప్..
## బరిలో పది జట్లు
## టైటిల్ ఫేవరేట్‌గా టీమ్‌ఇండియా..
## ఏడోసారి కప్ కొట్టేందుకు ఆసీస్ తహతహ




మూడు నెలల క్రితం యూఎస్ఏ, వెస్టిండీస్ వేదికలుగా ముగిసిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ తర్వాత క్రికెట్ అభిమానులను మరోసారి అలరించేందుకు మరో టీ20 విందు సిద్ధమైంది. గురువారం (అక్టోబర్ 3) నుంచి యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా మహిళల పొట్టి ప్రపంచకప్నకు తెరలేవనుంది. వాస్తవానికి ఈ టోర్నీకి బంగ్లాదేశ్ ఆతిథ్యమివ్వాల్సి ఉన్నా ఆగస్టులో అక్కడ నెలకొన్న రాజకీయ అనిశ్చితితో ఐసీసీ ఈ మెగా పోరును యూఏఈకి తరలించింది. 9వ ఎడిషన్‌గా జరుగబోయే తాజా టోర్నీలో ఏడోసారి టైటిల్ కైవసం చేసుకునేందుకు ఆస్ట్రేలియా భావిస్తుండగా కంగారుల ఆధిపత్యానికి గండి కొట్టేందుకు భారత్, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, వెస్టిండీస్ వంటి జట్లు పూర్తిస్థాయి అస్త్రశస్త్రాలతో సన్నద్ధమయ్యాయి. ఈ టోర్నీలో ఇంతవరకూ గ్రూప్ దశను దాటని పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతో పాటు అరంగేట్ర జట్టు స్కాట్‌లాండ్ సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. గురువారం జరిగే డబుల్ హెడర్లో భాగంగా తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను స్కాట్లాండ్ ఢీకొననుండగా రెండో మ్యాచ్లో పాకిస్థాన్.. శ్రీలంకతో తలపడనుంది.

### టోర్నీ ఫార్మాట్ ఇలా..

అక్టోబర్ 3 నుంచి 20 దాకా యూఏఈలోని దుబాయ్, షార్జా వేదికలుగా జరుగబోయే ఈ మెగా టోర్నీలో మొత్తం 23 మ్యాచ్లు ఉన్నాయి. గ్రూప్ దశలో 20 మ్యాచ్లు, రెండు సెమీస్లు, ఫైనల్ జరుగనుంది. పది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ దశలో భాగంగా ఒక్కో జట్టు గ్రూపులోని మరో జట్టుతో ఒక మ్యాచ్ (మొత్తం నాలుగు) ఆడనుంది. గ్రూప్ దశలో టాప్-2 జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. అక్టోబర్ 17, 18న సెమీస్ మ్యాచ్లు జరగాల్సి ఉండగా 20న దుబాయ్ వేదికగా ఫైనల్ జరుగుతుంది.

### ఆసీస్ ఆధిపత్యాన్ని నిలువరించేనా?

తొమ్మిదో ఎడిషన్‌గా జరుగుతున్న ఈ టోర్నీలో ఆస్ట్రేలియా ఏకంగా ఆరుసార్లూ టైటిల్ నెగ్గి ఒకసారి రన్నరప్గా నిలిచిందంటేనే ఆ జట్టు ఆధిపత్యం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతున్న కంగారూలు ఈసారి అలిస్సా హీలి నేతృత్వంలో ఆడనున్నారు. దిగ్గజ సారథి మెగ్లానింగ్ సారథ్యంలో గత ఎడిషన్ (2022) ఫైనల్లో దక్షిణాఫ్రికాను వారి సొంతగడ్డపైనే చిత్తు చేసిన ఆసీస్.. యూఏఈలోనూ అదే మ్యాజిక్‌ను రిపీట్ చేయాలని పట్టుదలతో ఉంది. హీలితో పాటు ఆష్లే గార్డ్నర్, ఎల్లీస్ పెర్రీ, తహిలా మెక్గ్రాత్, బెత్ మూనీ వంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లు ఆ జట్టు సొంతం. అయితే ఈసారి ఆసీస్‌కు టైటిల్ నెగ్గడం అంత సులభమైతే కాదు. గత రెండేండ్ల కాలంలో భారత్, ఇంగ్లండ్, సౌతాఫ్రికా వంటి జట్లు నిలకడగా రాణిస్తుండగా న్యూజిలాండ్ సైతం మెరుగైన ఆటతీరుతో కంగారూలకు కళ్లెం వేసేందుకు సిద్ధమైంది.

### భారత్ ఈసారైనా?

సుమారు దశాబ్దకాలం తర్వాత భారత ఐసీసీ ట్రోఫీ కలను నెరవేర్చిన పురుషుల జట్టు ఇచ్చిన గెలుపు స్ఫూర్తితో హర్మన్ప్రీత్ కౌర్ సేన టోర్నీకి సిద్ధమైంది. టీ20 వరల్డ్‌కప్ తొలి ఎడిషన్ (2009) నుంచి ఆడుతున్నా భారత్ ఇప్పటిదాకా టైటిల్ నెగ్గలేదు. 2020 ఎడిషన్ ఫైనల్లో ఆసీస్ చేతిలోనే ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. గత ఎడిషన్లోనూ సెమీస్‌లో కంగారూలే మన టైటిల్ వేటకు అడ్డుపడ్డారు. గెలుపు దిశగా సాగుతున్న ఆ మ్యాచ్లో హర్మన్‌ప్రీత్ రనౌట్‌తో భారత అభిమానుల గుండె పగిలింది. కానీ గత రెండేండ్లలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) వల్ల భారత్ బాగా మెరుగైంది. హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, దీప్తి శర్మ వంటి సీనియర్లతో పాటు షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ వంటి మెరికల్లాంటి ఆటగాళ్లు మన సొంతం. యూఏఈ పిచ్లు స్పిన్నర్లకు అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో దీప్తి, శ్రేయాంక, రాధా యాదవ్ కీలకం కానున్నారు. అయితే ఈ ఏడాది పొట్టి ఫార్మాట్లో భారత్ ఏడు మ్యాచ్లు మాత్రమే ఆడటం గమనార్హం. గ్రూప్-ఏలో ఉన్న భారత్.. ఈనెల 4న న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టైటిల్ వేటను మొదలుపెట్టనుంది. అక్టోబర్ 6న దాయాది పాకిస్థాన్‌తో ఆడుతుంది. 2018 నుంచి జట్టును నడిపిస్తున్న హర్మన్‌ప్రీత్‌పై ఈసారి ఒత్తిడి అధికంగా ఉంది. కీలక మ్యాచ్లలో ఒత్తిడి నుంచి బయటపడగలిగితే టైటిల్‌ను సొంతం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు.

### భారత్ షెడ్యూల్

అక్టోబర్ 04 భారత్ X న్యూజిలాండ్ దుబాయ్ రా. 7:30 గం.
అక్టోబర్ 06 భారత్ X పాకిస్థాన్ దుబాయ్ మ. 3:30 గం.
అక్టోబర్ 09 భారత్ X శ్రీలంక దుబాయ్ రా. 7:30 గం.
అక్టోబర్ 13 భారత్ X ఆస్ట్రేలియా షార్జా రా. 7:30 గం.
గ్రూప్ – ఏ: భారత్,పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక
గ్రూప్– బీ: ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్

## అశ్విన్ వరల్డ్ రికార్డుకు అడ్డుపడిన వెస్టిండీస్




బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్ను భారత్ 2–0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా దాదాపు రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్. వరుణుడు ప్రతాపంతో తొలి రోజు 35 ఓవర్లు మాత్రమే ఆట జరిగిన విషయం తెలిసిందే. రెండో రోజు, మూడో రోజు పూర్తిగా రద్దయింది. కానీ చివరి రెండు రోజులు భారత్ అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. టెస్టు సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన రవిచంద్రన్ అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గెలుచుకున్నాడు. 114 పరుగులతో పాటు 11 వికెట్లు పడగొట్టాడు. అయితే ఈ క్రమంలో రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు గెలుచుకున్న ప్లేయర్‌గా ముత్తయ్య మురళీధరన్‌తో సమంగా నిలిచాడు. అశ్విన్, మురళీధరన్ ఇద్దరూ 11 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నారు. అయితే వాస్తవానికి అశ్విన్.. మురళీధరన్ రికార్డును అధిగమించి ఇప్పటికే చరిత్ర సృష్టించాలి. కానీ వెస్టిండీస్ కారణంగా వరల్డ్ రికార్డును ఇంకా అందుకోలేదు. 2023లో వెస్టిండీస్ పర్యటనకు భారత్ వెళ్లింది. రెండు టెస్టుల సిరీస్ను 1–0తో కైవసం చేసుకుంది. అయితే ఈ సిరీస్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ప్రకటించలేదు. దీన్ని ప్రకటిస్తే తప్పక అశ్విన్‌కే దక్కుతుంది. ఈ సిరీస్‌లో అశ్విన్ ఏకంగా 15 వికెట్లు తీశాడు. అశ్విన్ తర్వాతి స్థానంలో అత్యధిక వికెట్లు సాధించిన జడేజా తీసిన వికెట్లు 7 మాత్రమే. అంతేగాక అశ్విన్ హాఫ్ సెంచరీ కూడా చేశాడు. దీంతో అశ్విన్‌కే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కడం ఖాయం. కానీ రెండో టెస్టు మ్యాచ్ అనంతరం సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఇచ్చి వెస్టిండీస్ క్రికెట్ బోర్డు చేతులు దులుపుకుంది. ప్రెజంటేషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు మరిచిపోయారేమో అని భావించారంతా. కానీ తర్వాత కూడా దాని గురించి వెస్టిండీస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. సాధారణంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్లు జరిగిన సిరీస్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఇస్తారు. కానీ వెస్టిండీస్ క్రికెట్ బోర్డు మాత్రం ఇవ్వలేదు.

## నేను ఖాళీగా లేను.. స్వేచ్ఛ కూడా పోయింది



'యానిమల్' సినిమా తర్వాత బిజీగా మారారు హీరోయిన్ త్రిప్తి డిమ్రి. తాజాగా ఆమె ముంబయిలో జరిగిన నమో భారత్ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి మీడియాతో మాట్లాడుతూ తాను ఇండస్ట్రీకి రాక ముందుటి రోజులను గుర్తు చేసుకున్నారు. తనకు స్నేహితులతో గడపడం ఎంతో ఇష్టమని తెలిపారు. ''యానిమల్' విడుదలకు ముందు నేను కూరగాయలు కొనడానికి బయటకు వెళ్లేదాన్ని. బిజీగా మారే రోజు కోసం ఎదురుచూశాను. గుర్తింపుతో పాటు నేను స్వేచ్ఛను కూడా కోరుకుంటాను. నాకు ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయడం అంటే ఇష్టం. వాళ్లతో ఉంటే ఏమీ ఆలోచించను. కానీ 'యానిమల్' తర్వాత చాలా విషయాల్లో మార్పులు వచ్చాయి. ఇప్పుడు నేను ఖాళీగా లేను. అప్పుడు ఉన్నంత స్వేచ్ఛ కూడా లేదు. ఫ్రెండ్స్‌ను మిస్ అవుతున్నాననే బాధ ఉన్నప్పటికీ.. ఇప్పుడు ప్రతీ క్షణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా'' అని చెప్పారు. సినిమాల విషయానికొస్తే.. 'యానిమల్'తో విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకున్న ఈ బ్యూటీ ఇటీవల 'బ్యాడ్ న్యూజ్'తో పలకరించారు. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో కామెడీ రొమాంటిక్ ఎంటర్టైనర్‌గా ఆనంద్ తివారీ తెరకెక్కించారు. ప్రస్తుతం ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులో ఉంది.

## జాన్వీ.. పరమ్ సుందరి!



'దేవర'తో థియేటర్లలో సందడి చేస్తోంది బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్. ప్రస్తుతం కథల ఎంపికలో జోరు ప్రదర్శిస్తున్న ఆమె..కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో ఓ సినిమా కోసం జోడీ కట్టిన సంగతి తెలిసిందే. 'దస్వీ' ఫేమ్ తుషార్ జలోటా దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు 'పరమ్ సుందరి' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ''ఓ స్వచ్ఛమైన ప్రేమకథా నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇప్పుడీ చిత్రానికి 'పరమ్ సుందరి' అనే పేరును నిర్ణయించింది చిత్రబృందం. నవంబరులో చిత్రీకరణను ప్రారంభించుకోనున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, జాన్వీల కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది. త్వరలో ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారు నిర్మాత దినేశ్ విజన్'' అని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## నన్ను ఆ వీడియోలు షేర్ చేయొద్దన్నారు



'గురు'తో తెలుగువారికి చేరువైన నటి రితికా సింగ్. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారీ భామ. 'వేట్టయాన్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకోవడంపైనా స్పందించారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల మానసికంగా బలం చేకూరుతుందని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా నిలబడగలుగుతామని ఆమె చెప్పారు. ''చిత్ర పరిశ్రమ అనే కాదు జీవితంలో ఎప్పుడైనా ఊహించనివిధంగా ఇబ్బందులు ఎదురుకావచ్చు. దానినుంచి తప్పించుకోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. అందుకోసమే నేను బాక్సింగ్, కరాటే నేర్చుకున్నా. దానికి సంబంధించిన వీడియో తరచూ నెట్టింట షేర్ చేస్తుంటా. వాటిని చూసిన పలువురు వ్యక్తులు.. బాక్సింగ్, కరాటే వీడియోలు షేర్ చేయొద్దు. నెటిజన్లు నిన్ను చూసి భయపడుతున్నారు అని చెప్పారు. నేను కేవలం ఫైట్ వీడియోలు మాత్రమే కాదు... శారీ ఫొటోషూట్ ఫొటోలు, డ్యాన్స్ వీడియోలు.. అన్నీ షేర్ చేశా. 'ఓ మై కడవులే' ఫీల్‌గుడ్ సినిమాల్లో నటించా. 'కాల పక్కారా' పాటకు డ్యాన్స్ చేశా. నేను ఏదైనా చేయగలను అని ఇంకెలా చెప్పాలి. ఎవరో ఏదో అన్నారని ఫైట్ వీడియోలు షేర్ చేయడం మానలేదు. ట్రైనింగ్ తీసుకోవడం మానలేదు. ఎందుకంటే, అది నాకు ఇష్టమైన పని. ఇంత స్ట్రాంగ్‌గా ఉండటం మంచిది కాదని చాలామంది సలహా ఇస్తుంటారు. అలా ఎందుకు ఉండకూడదు? ఉదాహరణకు నేను బయటకు ఎక్కడికైనా వెళ్లా. దురదృష్టవశాత్తూ ఏదైనా జరిగింది. అప్పుడు ఎవరు సాయం చేస్తారు. నన్ను నేను రక్షించుకోవడానికి నాకంటూ కొన్ని బేసిక్స్ అయినా తెలిసిఉండాలి కదా. అందరూ మార్షల్ ఆర్టిస్టు కావాల్సిన అవసరం లేదు. నీ గళాన్ని బయటకు చెప్పే ధైర్యం ఉండాలి. మన వాయిసే ఒక ఆయుధం లాంటిది. అటాక్ చేయాల్సిన అవసరం లేదు. డిఫెండ్ చేసుకోవాల్సి ఉంది'' అని రితికా సింగ్ వ్యాఖ్యలు చేశారు.

## త్వరలో ఆర్టీ 75 షూట్..

ధమాకా క్రేజీ కాంబో రవితేజ, శ్రీలీల మరో సినిమా చేస్తుందని తెలిసిందే. భాను భోగవరపు డైరెక్ట్ చేస్తున్నాడు. రవితేజ బెంచ్ మార్క్ ప్రాజెక్ట్ రవితేజ 75గా వస్తోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉండగా ఇప్పటివరకు 40 శాతం చిత్రీకరణ పూర్తయినట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. కొన్ని రోజుల క్రితం రవితేజ ఆర్టీ 75 చిత్రీకరణలో భుజానికి గాయం కాగా.. డాక్టర్లు సర్జరీ చేశారు. సర్జరీ కారణంగా ఈ సినిమా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. కాగా రవితేజ ఎప్పుడు షూటింగ్లో జాయిన్ అవుతాడనేదానిపై ఆసక్తికర వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఆర్టీ 75 కొత్త షెడ్యూల్ అక్టోబర్ 14 నుంచి షురూ కానుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న రవితేజ ఈ తేదీ నుంచే షూట్లో చేరబోతున్నట్టు ఇన్సైడ్ టాక్. అంతేకాదు ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ మూవీ సంక్రాంతి బరిలో ఉండటం లేదు. తాజా కథనాల ప్రకారం 2025 ఉగాదికి థియేటర్లలో సందడి చేయనుంది.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**